నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 19, డిసెంబర్ 2023 16 పేజీలు



# సూర్య నాయక్ ఎస్ఐ సతీష్ రెడ్డి దెబ్బల వల్లే మృతి

## పౌర హక్కుల సంఘం నిజనిర్ధారణ



6లో...

# కాల్వపల్లిలో వింత వ్యాధి...?



- ఊరంతా వ్యాపించిన వ్యాధి.. భయాందోళనలో గ్రామస్తులు...
- ఒకరికి వస్తే ....ఇంటిలో మొత్తం వచ్చినట్లే
- ముందు జ్వరం....కీళ్లవాపు...దురద...నొప్పులు
- రక్త పరీక్షల్లో సైతం తేలని వ్యాధి
- తలలు పట్టుకుంటున్న వైద్య బృందం
- గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు...?

వివరాలు 2 లో..

గరిడేపల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని కాల్వపల్లి గ్రామంలో అంతుచిక్కని వ్యాధి కలవరం సృష్టిస్తుంది. గ్రా మంలోని ఒక వీధిలో మొదలైన ఈవింత వ్యాధి 20రోజులలో గ్రామం మొత్తం వ్యాపించింది. దీంతో గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈవ్యాధి ఇంటిలో ఒకరికి వస్తే చాలు ఇంటిల్లిపాది వ్యాపిస్తుంది. దీంతో గ్రా మస్తులు ఏం చేయాలో పాలుపోని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. జ్వరంతో మొదలయ్యి రెండు రోజుల్లో జ్వరం తగ్గి అనంతరం కీళ్ల వాపు, విపరీతమైన నొప్పులు వస్తున్నాయని, ఈకీళ్లవాపు నొప్పులు వచ్చిన వారిలో కొంతమంది నడిచే పరిస్థితి కూడా లేదని గ్రామస్తులు తెలిపారు.





# అప్పుడొక లెక్క.... ఇప్పుడొక లెక్క

- నల్లగొండలో గుండాయిజం, రౌడీయిజం లేకుండా చేస్తా
- అక్రమ ఇసుక దందా, బెల్టు షాపుల ఆట కట్టిస్తా
- గంజాయి రవాణా, వాడకంపై ఉక్కుపాదం
- మూడేళ్ళలో ఎస్ఎల్‌బిసిసొరంగం, ఆరు మాస్లాల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి చేయిస్తా
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- మంత్రి పదవి చేపట్టి తొలిసారిగా నల్లగొండకు వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం
- మర్రిగూడ బైపాస్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ
- హెలికాప్టర్ నుంచి పూల వర్షం

నల్లగొండ అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన పోయి మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా సోమవారం నల్లగొండ వచ్చిన సందర్భంగా మర్రిగూడ బైపాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు డప్పు చప్పులు, బాణాసంచాలతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. 2వ పేజీలో...




# రైతుబంధులో మార్పులకు కసరత్తు

2లో...

పరిమితి విధింపుకై యోచన

వానాకాలం నుండి అమలుకు చర్యలు

ప్రభాతవార్త, సూర్యాపేట

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు పెట్టుబడి పథకంలో మార్పులు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి పెట్టుబడి సాయం ఇంత వరకు అందలేదు. కొన్ని చోట్ల ఎకరం భూమి కలిగిన రైతులకు పెట్టుబడి సాయం కింద పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ అయినట్లు సమాచారం. మిగిలిన రైతులకు పెట్టుబడి సాయం పైకం ఖాతాల్లో జమ అయిన దాఖలాలు కనిపించడం లేదు. యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో పెట్టుబడి సాయానికై రైతాంగం ఎదురుచూస్తుంది. ప్రభుత్వం మాత్రం రైతుబంధు పెట్టుబడి పథకంలో మార్పులు చేసేందుకు గాను చర్యలు చేపట్టింది.

# అప్పుడొక లెక్క... ఇప్పుడొక లెక్క



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్రిగూడ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ నుంచి ర్యాలీలో ఉన్న మంత్రికి పూల వర్షం కురిపించారు. అక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. గజమాలతో మంత్రికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రం వచ్చినందున పేదలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టంచేశారు. ప్రతి పేదవాడి గుండెల్లో కన్నీళ్ళు రాకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో నల్లగొండలో రౌడీయిజం, భూకబ్జాలు, అక్రమ ఇసుక దందా కొనసాగాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజకవర్గంలో ఇక అలాంటి వాటికి చోటు ఉండదని స్పష్టం చేశారు. నల్లగొండ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. రోడ్లన్నింటిని పూర్తిగా బాగుచేయిస్తానని అన్నారు. మూడేళ్ళలో ఎస్ఎల్బిసి సొరంగం, ఆరు మాసాల్లో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులను పూర్తి చేయిస్తానని చెప్పారు. వచ్చే ఆరు మాసాలలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి శ్రీకారం చూడతానని అన్నారు. డిసెంబర్ 28న కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని మరో రెండు పథకాలను ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. ఇప్పుడు ఆరోగ్య శ్రీ కింద రూ.10లక్షల వరకు ఉచితంగా ట్రీట్మెంట్ తీసుకునేలా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణంతో ఎంతో సంతోషకరంగా ఉన్నారని తెలిపారు. జిల్లాను అన్ని రంగాలల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్దేసుమన్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్, తిప్పర్తి జెడ్పిటిసి పాశంరాంరెడ్డి, డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం అనుఫ్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ గౌడ్, పటట్ణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు నాంపల్లి బాగ్య, సూరెడ్డి సరస్వతి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 18 ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక యవకుడు మృతి చెందగా మరొకరికి తీవ్రగాయాలైన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నర్సింహులుగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని షాబునగర్‌కు చెందిన చిట్టిపోలు వినయ్‌కుమార్(29) ఆటోలో హాలియాకు వెళ్తుండగా మిర్యాలగూడ మండలం తుంగపాడ్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వినయ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రగాయాలైన ఆటో డ్రైవర్ శివను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కాల్వపల్లిలో వింత వ్యాధి.....?

మొదటి పేజీ తరువాయి

స్థానిక ఆర్ఎంపిలతో పాటు హుజుర్‌నగర్, కోదాడు, ఖమ్మం ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకున్నప్పటికి పలితం లేదని, ఇరవై రోజులైనా నొప్పులు త గ్గటం లేదని తెలిపారు. విషయం తెలిసిన వైద్య బృందం ఒకరోజు క్యాంపు నిర్వహించి రక్తనమూనాలు సేకరించా రు. అయితే రక్త పరీక్షల్లో ఏమి తేలలేదని, కేవలం వైరల్ ఫీవర్ అంటున్నారని గ్రామస్తులు తెలిపారు. అయితే ఒకరితో మొదలయ్యి నేడు ఊరంతా పాకిందని దాదాపు గ్రామంలో ఈవ్యాధి సోకని వారు ఎవరులేరని మాజి స ర్పంచు సూరయ్య తెలిపారు. ఈవ్యాధి సోకిన వారిని ఎవరైన చూసేందుకు వస్తే వారికి కూడా వ్యాపిస్తున్న విషయాన్ని గమనించినట్లు ఆయన తెలిపారు. అదే గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే బస్సు డ్రైవర్ ఈవ్యాధి బారిన పడి 20రోజుల య్యిందని ఖమ్మం ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నట్లు తెలిపారు. అక్కడ రక్త పరీక్షలో వైరల్ జ్వరంగా తేలినట్లు వైద్యులు తెలిపినట్లు చెప్పారు. అయితే జ్వరం తగ్గిన అనంతరం భరించలేనంత కీళ్ల నొ ప్పులు, వాపులు, దురద వసుందని జ్వరం తగ్గి 20 రోజులు దాటినా ఇప్పటికి కీళ్ల నొప్పులు తగ్గలేదని తెలిపారు. ఇటువంటి జ్వరాలు, నొప్పులు గతంలో ఎప్పుడు చూడలేదని, రాలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో అనేక మంది ఈవ్యాధిన పడి ఇబ్బందులు పడుతున్నారు. ఇతరులు ఆ గ్రామానికి వెళ్లాలంటే భయపడుతున్నారంటే పరిస్థితి ఏమిటో అర్ధమవుతుంది. ఇంత జరుగుతున్నా వైద్యబృందం మాత్రం కేవలం ఒక్కరోజు మెడికల్ క్యాంపు నిర్వహించి చేతులు దులుపుకుంది. ఏఎన్ఎమ్ మాత్రం రోజు గ్రామానికి వచ్చి వెళ్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికై నా అధికారులు స్పందించి ఉన్నతస్థాయి వైద్య బృందాన్ని గ్రామానికి పంపి రక్త నమూనాలు సేకరించి వ్యాధి గుట్టు బయటపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### మండల వైద్యాధికారి వివరణ :

మండలంలోని కాల్వపల్లిలో ఈరకమైన వ్యాధి సోకిన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈవిషయం తెలిసిన వెం టనే అప్రమత్తమై గ్రామంలో రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. అయితే రక్త పరీక్షల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా లాంటి వ్యాధులున్నట్లు తేలలేదని తెలిపారు. జ్వరం వచ్చి తగ్గిన అనంతరం కీళ్ల నొప్పులు వ స్తున్నట్లు వ్యాధి సోకిన వారు తెలిపారని, అయితే ఈవిషయాన్ని జిల్లా వైద్యాధికారులకు తెలియచేసినట్లు తెలిపారు. వ్యాధి మరింత వ్యాపించకుండ అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో మంచినీటిని వేడిచేసి తాగాలని, ఏమాత్రం జ్వరం లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించినట్లు తెలిపారు. ఇండ్లు, వీధులు పరిశుభ్రంగా ఉంచాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించనట్లు తెలిపారు. కాల్వపల్లి గ్రామంలో మంగళవారం నుంచి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఆటో ఢీ కొని వ్యక్తి మృతి

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త



ఆటో ఢీకొని వ్యక్తి చనిపోయిన సంఘటన ప ట్ట ణ ం ల ో ని లింగగిరిరోడ్డులో చోటు చేసుకుంది. ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన దొంతగాని సైదులు(48) ఆదివారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకొని సాయంత్రంవేళ రోడ్డుపై ఉన్న సమయంలో హుజూర్‌నగర్ నుంచి లిం గగిరి వైపుగా వెళుతున్న టిఎస్ 29టిబి 5966 నెంబర్‌గల ఆటో నడుపుతున్న డ్రైవర్ వేగంగా వచి ్చ ఢీకొట్టడంతో సైదులు తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం హుజూర్‌నగర్ ఆస్పత్రికి అనంతరం మెరుగైన చికిత్స కోసం సూర్యపేటకు తీసుకెళ్లగా సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు దొంతగాని వినోద్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రైతుబంధులో మార్పులకై కసరత్తు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో పరిమితి విధించి పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా వ్యవసాయశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో చర్చించిన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో రైతుబంధు పెట్టుబడి పథకాన్ని ప్రవేశపెట్టింది. 2018-19 బడ్జెట్‌లో నిధులు కేటాయించి పథకాన్ని కొనసాగించిన సంగతి తెలిసిందే. పథకం ప్రారంభంలో ఎకరానికి రూ. 4 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఆ తరువాత ఎకరానికి రూ. 5 వేల చొప్పున పెట్టుబడి సాయం కింద రైతులకు అందజేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సన్న, చిన్నకారు రైతులకు మాత్రమే ఈ పథకాన్ని వర్తింపజేసేలా చర్యలు తీసుకుంటుంది. ఐదు ఎకరాలా, పది ఎకరాలా పరిమితి విధించాలనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో ఎకరం భూమి ఉన్న రైతుల నుండి మొదలుకుని వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు, రాజకీయ, వ్యాపార రంగాల్లో ఉన్న వారికి ఈ పథకాన్ని వర్తింజేస్తుండడంతో ప్రభుత్వంపై భారం పడుతుంది. ఇప్పటికే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంగతి తెలిసిందే. రైతుబంధు పథకంలో మార్పులు చేస్తే కొంత మేరకు ప్రభుత్వంపై భారం తగ్గుతుంది. ఇతర పథకాలకు మిగిలిన బడ్జెట్‌ను సర్దుబాటు చేయవచ్చనే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఈ దిశలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి చర్చించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేందుకు గాను ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఎక్కువ సంఖ్యలో భూములు ఉన్న వారికి ధనవంతులకు ఎందుకు ఈ పథకాన్ని వర్తింపజేయాలనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో రైతులకు ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. సదరు పైకాన్ని కూడా పరిమితి విధించి ఐదెకరాలు, పది ఎకరాలు ఉన్న వారికి ఇవ్వాలా అనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. స్పష్టత వస్తే తప్ప పథకం ముందుకు కదిలే పరిస్థితి కనిపించడం లేదు. ఆదాయ పన్ను చెల్లిస్తున్న రెండు, మూడు ఎకరాలు ఉన్న వారికి సైతం రైతుబంధు వర్తింపజేయకూడదని ప్రభుత్వం యోచిస్తున ్నట్లు సమాచారం. ఈ యాసంగి నుండి అమలు చేస్తారా వచ్చే వానాకాలం సీజన్ నుండి అమలులోకి తీసుకువస్తారా అనే విషయమై ప్రభుత ్వం నుండి స్పష్టత రావాల్సి ఉంది. రాష్ట్రంలో ఐదెకరాల్లోపు ఉన్న రైతులు ఎక్కువ శాతం ఉన్నారు. గత లెక్కలను పరిశీలిస్తే ఎక్కువ సంఖ్యలో ఎకరం లోపు రైతులు ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. దీంతో ఐదెకరాల్లోపు పరిమితి విధిస్తే అర్హులకు పథకం వర్తింపజేయవచ్చని ప్రభుత ్వం భావిస్తూ కసరత్తు చేస్తుంది. స్పష్టత రావడానికి సమయం పట్టే అవకాశం లేకపోలేదు. ఇప్పుడే నిర్ణయం తీసుకుంటే రైతుల నుండి వ్యతిరేకత వస్తుందేమోనని ప్రభుత్వం భావిస్తుంది. మరో వైపు ఐదెకరాల్లోపు ఉన్న రైతులు 90 శాతం వరకు రాష్ట్రంలో ఉన్న నేపథ్యంలో పెద్దగా ఇబ్బంది ఉండదని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రైతుల నుండి వ్యతిరేకత వస్తే రాజకీయంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆచూతూచి అడుగులు వేస్తుంది. ఇక నుండి ఎన్నికల సీజన్. స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రైతుబంధు విషయంలో తీసుకునే నిర్ణయం విమర్శలకు తావివ్వకుండా ఉండాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రతిపక్ష నాయకులు మాత్రం రైతుబంధు పథకాన్ని కొనసాగించాలని, పరిమితులు విధించవద్దని ఇప్పటికే డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. యాసంగి సీజన్ ప్రారంభమై నెల రోజులైనా పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడంపై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా వ్యవసాయ బోర్లు, బావులు, చెరువుల కింద యాసంగి వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రైతులు నాట్లు కూడా వేశారు. సాగర్ ఎడమ కాలువ కింద నాట్లు వేయడం నిలిపివేశారు. సాగర్ నీరు విడుదల చేయకపోతే నష్టపోతామనే ఉద్దేశ్యంతో రైతులు భూములను బీళ్లుగా ఉంచారు. యాసంగి వరి సాగు చేస్తున్న రైతులు పెట్టుబడి సాయానికై ఎదురుచూస్తున్నారు. వానాకాలంలో కూడా తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఆశించిన పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ యాసంగిలో కూడా పరిస్థితులు అనుకూలించకపోవడంతో కొందరు రైతులు భూములను బీళ్లుగానే ఉంచారు. ఈ ఏడాది రైతులకు కలిసిరాని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనప్పటికీ రైతుబంధు అమలు విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# మంత్రి కోమటిరెడ్డికి ఘన స్వాగతం

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి చిట్యాల మున్సిపాలిటీలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటి సారిగా చిట్యాలకి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ గజమాలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన నది బ్రాహ్మణ వెల్లంల అయినా రాజకీయ జన్మనిచ్చిన చిట్యాలను ఎప్పటికీ మర్చిపోను అని అన్నారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతోచిట్యాల మండలాన్ని నియోజకవర్గంలోనే అగ్రస్థానంలో నిలబెడతానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ,పట్టణ అధ్యక్షులు జడలచిన్న మల్లయ్య యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాటం వెంకటేశం, ఇబ్రహీం, ఎద్దులపల్లి కృష్ణ, కొసనం అశోక్, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, మధు, పాల శివ, జిట్ట చిన్నా స్వామి, జిట్ట భిక్షం తదితరులు ఉన్నారు.



# జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో సిద్ధార్థ డిగ్రీ అండ్ పిజి కళాశాల విద్యార్థి ప్రతిభ



**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 18,ప్రభాతవార్త:**
నల్లగొండ పట్టణం సిద్ధార్థ డిగ్రీ అండ్ పిజి కళాశాల విద్యార్థి మారుపాక మహేష్ నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభను కనబరిచి కేరళ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీలలో ఎంపికయ్యాడు. జాతీయ స్థాయి క్రీడా పోటీలో అత్యుత్తమ ప్రతిభ చూపిన మారుపాక మహేష్‌కు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కళాశాల అకాడమిక్ డైరక్టర్ గుండెబోయిన జానయ్య యాదవ్ అభినందనలు తెలిపారు. అదే విధంగా కళాశాల సిబ్బంది యాదగిరి, జుబేర్, కృష్ణయ్య, శేఖర్, నరేష్, శ్రీనివాస్, మల్లేష్, అస్మ, సుకన్య, రమ్య, విజయలక్ష్మి, డిగ్రీ పిజి విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే జైవీర్‌కు శుభాకాంక్షలు

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 18:**



నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలుపొందిన కుందూరు జైవీర్‌రెడ్డికి తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హాలియాలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో జిల్లా అధ్యక్షులు పోలే రవి, నియోజకవర్గ అధ్యక్షులు లింగాల ప్రభాకర్ మాట్లా డుతూ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన జైవీర్‌కు అభి నందనలు తెలియ జేస్తూ, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గంలో దళితుడైన బట్టి విక్రమార్కకు ఉపముఖ్యమంత్రి, దామోదర రాజనర్సింహకి ఆరోగ్య శాఖ మంత్రిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి వెంట మంద తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# దైవ దర్శనం చేసుకున్న కాంగ్రెస్ నాయకులు

**కేతేపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ అసెంబ్లీలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా దైవదర్శనం చేసుకోవడం జరిగింది. మరి ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకట నర్సయ్య యాదవ్, కోట పుల్లయ్య, జిల్లా కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల మహాలింగం యాదవ్, ఓబిసి టౌన్ ప్రెసిడెంట్ చిట్యాల కాంగ్రెస్ నాయకులు రెప్ప యాదవ మల్లయ్య, బోనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ యాదవ్, జటంగి సైదులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని మూడో వార్డుకు చెందిన రూపని మహేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ ఆ గ్రామంలోని మహేష్ నివాసానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సతిరెడ్డి, నాయకులు కాటం సత్తయ్య, ఏనుగు సుధాకర్‌రెడ్డి, అంశల సత్యనారాయణ, గోలి మహేష్, నాతి గోపాల్, వరికుప్పల నర్సింహ, గుర్రం అంజయ్య, దేశబోయిన మల్లేష్, కూరాకుల సురేష్, చిరగోని గణేష్,పబ్బు గిరి, వీరమల్ల మల్లేష్, మంకాల నర్సింహ, ఆరూరి శివ, గోలి నరేష్, కంచుకొమ్ముల దయాకర్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఛాయా సోమేశ్వరాలయంలో అరే ఓ చిచ్చా సినిమా షూటింగ్

**నల్లగొండ అర్బన్, డిసెంబర్ 18,ప్రభాతవార్త:**



నల్లగొండ పట్టణంలోని పానగల్లులోని శ్రీఛాయా సోమేశరాలయంలో శ్రీ వైష్ణవి ఫిలిం మేకర్స్ పతాకంపై డైరక్టర్ పోతేపాక విజయ్ రానా ప్రొడ్యూసర్ వై. వెంకటేశం నిర్మిస్తున్న ఆరె ఓ చిచ్చా సినిమాకి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమంచి రామలింగం క్లాప్ కొట్టి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి రమేష్, యామ శ్యామ్ కుమార్, డాక్టర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, కెమెరామెన్ స్వీచ్ ప్రొడ్యూసర్ ప్రారంభించారు. సినిమాకి బాబు కాల్లా బత్తుల,ఎడిటర్ శివ, హీరో నాగరాజు, కోక మరొక హీరో అర్జున్, హీరోయిన్ విజయ, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరశంను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు


**కేతేపల్లి, డిసెంబర్ 18,ప్రభాతవార్త:** నకిరేకల్ శాసన సభ్యులు వేముల



వీరేశంకి నకిరేకల్ నివాసంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకట నర్సయ్య యాదవ్ కోట పుల్లయ్య, జటంగి సైదులు యాదవ్ బొకె ఇచ్చి కలవడం జరిగింది. మరియు మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెలిమినేడులో స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వెంకట నర్సయ్య యాదవ్ కోట పుల్లయ్య, జటంగి సైదులు యాదవ్, చిట్యాల మహాలింగం యాదవ్ తదితరులు సన్మానం చేయడం జరిగింది.

# నందికొండ మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం

**నాగార్జునసాగర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**



నందికొండ మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం చేసినట్లు కౌన్సిలర్లు తెలిపారు. సోమవారం నందికొండ మున్సిపాలిటీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ మినహా పది మంది సభ్యులు ఉండగా వారిగా ఒకరు అకాల మృతి చెందడంతో తొమ్మిది మంది కౌన్సిలర్లు నల్లగొండ జిల్లా అధనపు కలెక్టర్ హేమత్ పాటిల్ కార్యాలయంలో సోమవారం కలిసి తమ అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన అధనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ మున్సిపాలిటీలో కౌన్సిల్ మీటింగ్ అనంతరం దీనిపై తగు నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో తిరుమల కొండ మోహన్‌రావు, ఈర్ల రామకృష్ణ, శిరీష, మోహన్ నాయక్, హిరేకర్, నిమ్మల ఇందిరా, అన్నపూర్ణ,నాగరాణి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలకు చేరుకున్న అయోధ్య రాముని అక్షింతలు

**చిట్యాల, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**
అయోధ్య రాముని అక్షింతలు చిట్యాల మండల కేంద్రానికి చేరుకున్నాయి. స్థానిక అయోధ్య కరసేవకులు కన్నెబోయిన మహాలింగం యాదవ్, గుండ్ల నరసింహ ముదిరాజ్, పలువురు హిందువులు స్థానిక శివాలయానికి అక్షింతలను తీసుకువచ్చారు. ఈనెల 31వ తేది వరకు శివాలయంలో జరిగే హనుమాన్ చాలీసా పఠనంకు భక్తులు హాజరుకావాలని కర సేవకులు విజ్ఞప్తి చేశారు. జనవరి 1 నుండి 7వ తేది వరకు చిట్యాల మండలంలోని గ్రామాల్లో అక్షింతలకు పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.



# ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతి

*మునగాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత ్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం అమలు ద్వారా తీవ్రంగా నష్టపోతున్న ఆటో కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి స్థానిక తహసీల్దార్‌కు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు కందిబండ సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సిఐటియు మండల అధ్యక్షుడు రాంబాబు, మండల కన్వీనర్ బి. స్వరాజ్యం, సిపిఐ జిల్లా నరాయకులు సిహెచ్. సీతారాంలు నిరసనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆటో వర్కర్స్ అడ్డా నుండి కార్మికులు తమ ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమలుతో తీవ్రంగా నష్టపోతున్న ఆటో కార్మికులకు జీవన భృతి కల్పించాలని వారి కుటుంబాలను ఆదుకునేందుకు నెలకు రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందించాలని, వీధిన పడ్డ ఆటో కార్మికులకు ఆర్టీసి, ప్రభుత్వ రవాణా రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో మొదలు పట్టణ ప్రాంతాలకు రవాణా రంగంలో, ప్రజా రవాణాలో ముఖ్య భూమిక పోషిస్తున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ జానిమియా, ఉపాధ్యక్షుడు మేడిపల్లి సతీష్, కోశాధికారి గంధం నారాయణ, పలువురు ఆటో కార్మికులు పాల్గొన్నారు.



# తెలంగాణలో ప్రారంభం కానున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

సార్వత్రిక ఎన్నికలపై ప్రధాని మోడీ ఫోకస్ పెడుతున్నారు.ఇందుకోసం రెండు నెలల పాటు దేశవ్యాప్తంగా ప్రజల్ని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల్ని చేరుకోవడం, అర్హులందరికీ ఆ పథకాలు అందేలా చూసేందుకు ఓ భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు.అదే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర.3 వేల వ్యాన్లతో ఈ యాత్ర రెండు నెలల పాటు కొనసాగుతుంది.దేశంలోని 2.5 లక్షల గ్రామ పంచాయితీలు, 15 వేల పట్టణ ప్రాంతాలను ఈ యాత్ర కవర్ చేస్తుంది.ప్రతి వ్యాన్ రెండు గంటలపాటు గ్రామ పంచాయితీలో ఉండి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ వాహనంతో పాటు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పిఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్ళను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి వాటిని అక్కడే అందేలా చూస్తుంది.దీని ప్రధాన లక్ష్యం అర్హత ఉన్న ఏ ఒక్కరూ పథకం లబ్ది పొందకుండా మిగిలిపోకూడదని ప్రధాని ఆలోచన.మరి ఎంతో మంది ఆకాంక్షలను నెరవేర్చడానికి వస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రలు తెలంగాణలో ఎంతమందికి లబ్ది చేకూర్చనుందో వేచి చూడాలి మరి.




# సీపీఎం సీనియర్ నాయకుని మృతికి సంతాపం

*మునగాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మునగాల మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు, గీత కార్మిక సంఘం డివిజన్ మాజీ అధ్యక్షుడు నారగాని నారాయణ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలిపి సానుభూతి వ్యక్తం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ తన తుది శ్వాస వరకు పార్టీకి అంకితమై పనిచేశారన్నారు. పలు నిర్బంధాలను ఎదుర్కొని పార్టీ పురోభివృద్ధి కోసం పనిచేశారని తెలిపారు. కూలీల వేతనాల పెంపు కోసం, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ఆయన మృతి ప్రజా సంఘాలకు తీరని లోటన్నారు. నారాయణ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. అనంతరం అంతిమయాత్రలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారాయణకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిన్నెర వెంకన్న, కోదాటి రామచంద్రు, గడ్డం వెంకన్న, దేవరం శ్యాంసుందర్‌రెడ్డి, గడ్డం వినోద్, దేవరం శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పుల పిచ్చమ్మ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

*నడిగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని సిరిపురం, శ్రీరంగాపురం గ్రామాలలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ ్వర్యంలో నిర్వహించిన ఈ యాత్రలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అర్హులందరికీ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ యాత్రలో లబ్దిదారులను భాగస్వాములు చేయడంతో పాటు అర్హతలున్న వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేయించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని సిరిపురం బ్యాంకు మేనేజర్లు యాదగిరి, శ్రీనివాసరావు అన్నారు. ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్, ప్రోగ్రాం ఇన్‌స్ట్రక్టర్లు సులోచన, రీనా, లతీఫ్, గురవయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామంలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన బ్యాంకు సేవలు, ఇన్సూరెన్స్, ఉజ్వల గ్యాస్ పథకం, ఆయూష్మాన్ భారత్, కిసాన్ క్రెడిట్ కార్డు, పీఎం ఆవాస్ యోజన తదితర పథకాలపై వీడియో ద్వారా ప్రచారం కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మన్నె పుష్పలత చిత్రసేనారెడ్డి, ఎంపిడిఓ, సర్వేల్ ఎపిజివిబి బ్యాంకు మేనేజర్, గ్రామ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అయోధ్య నుండి తెచ్చిన అక్షింతలు పంపిణీ

*నడిగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



అయోధ్య రామజన్మభూమి నుండి తెచ్చిన అక్షింతలను స్థానిక శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం నుండి షిర్డిసాయిబాబా మందిరం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. సాయిబాబా మందిరంలో రామభక్తులు అక్షింతలకు పూజలు నిర్వహించిన అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో పంపిణీ చేశారు. అక్షింతలు తీసుకువచ్చిన వారికి స్థానిక భక్తులు స్వాగతం పలికి భజనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# గుంతను పూడ్చి ఇబ్బందులు తీర్చాలి

*నడిగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్‌ల నిర్మాణానికి గాను మట్టి అవసరమైంది. ఇళ్ల మధ్యనే గుంతను తవ్వి పూడ్చకుండా వదిలేయడంతో ప్రమాదకరంగా మారిందని మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు అన్నారు. గుంతలో మురుగు నీరు చేరి నీరు నిల్వ ఉండడంతో దోమలు వాలుతూ చుట్టుపక్కల వారికి ఇబ్బందులు కలగడంతో పాటు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. సోమవారం గుంత ను పరిశీలించి అధికారులకు తెలియపర్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, నరేష్, త్రిమూర్తి, యువరాజు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్స్ కార్యవర్గం ఎన్నిక

*ప్రభాతవార్త, సూర్యాపేట*



తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ - 475 రాష్ట్ర కమిటీ సమావేశం హైద్రాబాద్‌లో జరిగింది. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డాక్టర్ అందె సత్యం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్స్‌గా జె. కురుమూర్తి, శోభన్‌బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎల్. దేవేందర్, రాష్ట్ర కార్యదర్శిగా బత్తుల సాయిలు, ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్, మల్లేపల్లి పూర్ణచందర్, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. కృష్ణను ఎన్నుకున్నారు. లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కార్యవర్గం హామీ ఇచ్చింది.

# ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

*నడిగూడెం, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

ఆర్టీసి బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్లు నష్టపోతున్నందున ఆదుకోవాలని నిరుద్యోగ జెఎసి కన్వీనర్ బెల్లంకొండ నవీన్ కోరారు. వేల రూపాయలు వెచ్చించి ఆటోలను కొనుగోలు చేసుకోగా ప్రస్తుత పరిస్థితుల్లో డ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నారన్నారు. ఆటోడ్రైవర్లు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోక ముందే ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. మహిళల ఉచిత ప్రయాణానికి వ్యతిరేకం కాదని, డ్రైవర్లు ఉపాధి కోల్పోకుండా చూడాలని నవీన్ కోరారు.

# సిసి కెమెరాలను వినియోగంలోకి తీసుకురావాలి

## సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం



*చిట్యాల రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:* చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు గత కొంతకాలంగా పనిచేయకపోవడంతో మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా ఉన్నాయని గ్రామపంచాయతీ పాలక వర్గం వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేయించి, వినియోగం లోకి తీసుకురావాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయని దీంతో సిసి కెమెరాలు ఉన్నా పనిచేయకపోవడంతో దొంగలను గుర్తించలేక పోతున్నట్లు తెలిపారు. సమీప గ్రామాలైన ఏపూర్, వెలిమినేడు, చౌటుప్పల్ ప్రాంతాల్లోని వివిధ పరిశ్రమలు, మేస్త్రీ పనుల నిమిత్తంపలు రాష్ట్రాల నుంచి వచ్చిన వలసకార్మికులు గ్రామంలో ఇళ్ళు అద్దెకు తీసుకొని నివాస ముంటున్నారు. అదేవిధంగా గ్రామాల్లో విక్రయించేందుకు వచ్చి తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల గ్రామంలో సుమరుగా ఆరుగురి ఇళ్ళలో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి నగదు, బంగారు ఆభరణాలతో పాటు గృహోపకరణాలు, వస్తువులను, చోరీ చేసి తీసుకెళ్ళారని తెలిపారు. దీంతో గ్రామప్రజలు భయాందోళనలో ఉన్నారని వాపోయారు. దొంగత నాలు, అసాంఘీక కార్యకలాపాలు, నేర ఘటనలకు సంబందించి నింధితులను త్వరగా గుర్తించేందుకు ఉపయుక్తంగా ఉంటాయనే ఉద్దేశ్యంతో పోలీస్ శాఖ సమన్వయంతో ఏర్పాటుచేసిన నిఘా కెమెరాలు కొంత కాలంగా పనిచేయక పోవడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా చూడాలని, గ్రామంలోని అన్ని వీధుల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయించాలని పేర్కొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా సుంకరి భిక్షంగౌడ్ ఎన్నిక



*చిట్యాల రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:* పిఆర్‌టియు తెలంగాణ సంఘం నూతన ప్రధాన కార్యదర్శిగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన జిల్లా మాజీ అధ్యక్షుడు సుంకరి భిక్షం గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైద్రాబాద్‌లో జరిగిన రాష్ట్రకౌన్సిల్ సమావేశంలో ఎన్నికలు నిర్వహించగా ఆయన విజయం సాధించారు. ఆయనతో పాటుగా మండలానికి చెందిన దంతూరి సైదులు గౌడ్, మల్లిఖార్జున్, కృష్ణమూర్తిలు రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్బంగా భిక్షం గౌడ్‌ను జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు బాదం భిక్షపతి, చిట్యాల మండల అధ్యక్షులు రెబల్లె శరత్, ప్రధాన కార్యదర్శి బండ విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పంతంగి కరుణాకర్‌గౌడ్, గరిషె అంజయ్యలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిక్షం గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సిపిఎస్ రద్దు జీవో 317 బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు పలువురు పాల్గొన్నారు.

# తాగునీటిపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చర్చ






## పలు అంశాలపై చైర్మన్‌ను నిలదీసిన కౌన్సిలర్లు

*నల్లగొండ అర్బన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:* నల్లగొండ పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీలో సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా సాగింది. వివిధ అంశాలపై కాంగ్రెస్ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ మందడిసైదిరెడ్డిని నిలదీశారు. పట్టణంలో తాగు నీటివ్యవస్థ అస్త వ్యస్తంగా ఉందని చైర్మన్ నిర్లక్షమే ఇందుకు కారణమని కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. పట్టణంలో పనులన్నీ పెండింగ్‌లో ఉన్నాయని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు అంతా సహకరించాలని పట్టణ అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. పట్టణాన్ని సుమారు రూ.1400కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గాలు ఎన్నిక

*మునగాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త* మండల పరిధిలోని రేపాల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో లక్ష్మీనర్సింహస్వామి, వెంకటేశ్వరస్వామి, శివాలయాల, ఆంజనేయస్వామి దేవాలయాలకు సంబంధించి చైర్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం చైర్మన్‌గా సారిక చిన్నరామయ్య, వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా గండు జితేందర్, ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్‌గా మేక నరేందర్, శివాలయం చైర్మన్‌గా మెరుగు సత్తయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతన ఎన్నికకైన చైర్మన్లు మాట్లాడుతూ గ్రామంలో అందరి సహకారంతో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిక

*మునగాల, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ చిర్ర శ్రీనుతో పాటు మరికొందరు టిఆర్ఎస్ నాయకులు సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిపాపయ్యల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒరుగంటి రవి, పనస విజయ్‌కుమార్, పనస శంకర్, పనస శ్రీను, దొంగరి అప్పారావు, పనస సింహాద్రి, జూకూరి వసంతరావు, కుడుముల వీరయ్య, పులి రాంబాబు, పనస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం

*అనంతగిరి, డిసెంబర్ 18 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి మాలధారుల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. 19 మంది అయ్యప్ప స్వామి మాలధారులు ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్ప సా వ్మి దర్శనానికి తరలివెళ్లారు. అనంతరం అయ్యప్ప మాలధారులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. గురుస్వామి కొండపల్లి వాసు ఆధ్వర్య ంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇరుముడి కార్యక్రమాన్ని చేపట్టారు. అనం తరం భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామస్తులు, బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

-కంకణాల వెంకట్ రెడ్డి

*చింతపల్లి ప్రభాతవార్త:*



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలో శబరికొండ క్షేత్రంలో అయ్యప్ప స్వాములు ఘనంగా చేపట్టి 17వ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి కృపాతో సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవానీ పవన్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్, మాస భాస్కర్, వెంకటేశ్వర స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లోజు జగన్, శ్రీనివాస్, గడ్డం శేఖర్, జిట్ట జగదీష్, అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నాయక్ ఎస్ఐ సతీష్ రెడ్డి దెబ్బల వల్లే మృతి

-పౌర హక్కుల సంఘం నిజనిర్ధారణ

చింతపల్లి ప్రభాతవార్త:

డిసెంబర్ 10 ప్రపంచ మానవ హక్కుల దినం నాడే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ జిల్లా, చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో సూర్యానాయక్ అనే గిరిజన కులానికి చెందిన వ్యక్తిని ఎస్ఐ సతీష్ రెడ్డి కొట్టి చంపాడనే అనే వార్త అన్ని పత్రికలో ప్రముఖంగా వచ్చింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ మరణంపై కస్టోడియల్ మరణంగా ఆరోపణలు చేసారు. ఈ విషయమై పౌర హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ, హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం చింతపల్లి మండలంలో పర్యటించి నిజనిర్ధారణను నిర్వహించారు. ఈ ఘటనలో పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ బృందం చింతపల్లి మండలం మృతుడి స్వగ్రామమైన పాలెం తండా గ్రామంలో పర్యటించి, గ్రామస్తులతో సూర్యానాయక్ కుటుంబ సభ్యులతో కలిసి, విషయసేకరణ చేసింది. మృతుడి గ్రామమైన పాలెం తండాలో ఉన్నటువంటి వారి భూమి, ఆస్తి తగాదాల విషయంలో సూర్యా నాయక్ తమ్ముడైన భీమానాయక్ మధ్య వివాదం చోటు చేసుకుంది. ఈ వివాదాన్ని పరిష్కరించడం కోసం చింతపల్లి పోలీసులు ఎస్సై సతీష్ రెడ్డి నాయకత్వంలో పంచాయతీ నిర్వహించే ప్రయత్నం చేశారు. అందులో భాగంగా అన్న సూర్యానాయక్ కుటుంబసభ్యులందరూ హైదరాబాద్‌లోని బాలాపూర్‌లో నివసిస్తున్నందున వారిని వెంటనే రమ్మని వారం రోజులూ వేధిస్తున్నారు. కానీ పనుల ఒత్తిడిల వలన డిసెంబర్ 10న మధ్యాహ్నం 2 గంటల సమయంలో పోలీస్ స్టేషన్‌కు చేరుకొని, 2 గంటలుగా వేచి చూస్తున్నప్పటికి సమయం 4 అవుతున్నా, ఆరోపణ చేసిన తమ్ముడు భీమానాయక్ గానీ, రమ్మని ఫోన్ చేసి వేధించిన ఎస్ఐ సతీష్‌రెడ్డి గానీ పోలీస్ స్టేషన్‌కు రాలేదు. చివరికి అడగగా అడగగా అసహనం కూడా వ్యకనం చేయగా ఎస్ఐ సతీష్ రెడ్డి పోలీస్ స్టేషన్‌కు వచ్చి, మేము పిలిచిన వెంటనే రాకపోగా 2 రోజుల తర్వాత పోలీస్ స్టేషన్‌కు వచ్చి, పైగా మమ్మల్నే నిలదీస్తారా అంటూ వస్తూనే ఎస్సై సూర్యానాయక్ పెద్దకొడుకైనా రాజేష్‌పై భౌతిక దాడి చేసాడు. దానిని ఆపడానికి మధ్యలోకి వెళ్లిన తండ్రి సూర్యానాయక్‌పై కూడా సున్నితమైన భాగాలలో పిడిగుద్దులు గుద్దడం, అంతేకాక మెడపై విపరీతంగా కొట్టడంతో అక్కడికక్కడే కుప్ప కూలిపోయాడు. దీనితో తండ్రి సూర్యానాయక్‌ను తీసుకొని, అతని కుటుంబ సభ్యులందరూ చింతపల్లిలోని



ప్రైవేట్ హాస్పటల్‌కు తీసుకెళ్లారు. కానీ అప్పటికి ఆగని వాంతులని చూసి, పడిపోతున్న పల్స్‌ను చూసి, సీరియస్‌గా భావించి, ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకెళ్లాలని సూచించాడు. దానితో సూర్యానాయక్ కుటుంబ సభ్యులందరూ దేవరకొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో కుర్చోని డాక్టర్ పరీక్షిస్తున్న సమయంలోనే పడిపోయాడు. అప్పటికే శ్వాస ఆగిపోయిందని ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు. సూర్యానాయక్ కుటుంబసభ్యులు, బంధువులు మీడియా ముందు చెప్పిన విషయాలే మా కమిటీ ముందు పునరుద్ఘాటించారు. ఏమి రాయని తెల్ల పేపర్‌పై సూర్యానాయక్ పెద్ద కొడుకు రాజేష్ సంతకాలను బలవంతంగా తీసుకున్నారు. డిసెంబర్ 10 సూర్యానాయక్ మరణిస్తే, 11న ఉదయం 8 గంటలకు పోస్టుమార్టం పూర్తి చేసి, శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. 10నాడు రాత్రే రాజకీయనాయకులతో, కుల సంఘాల పెద్దలతో, 50 ఐదు పోలీసుల సమక్షంలో బలవంతపు చర్చలు కొనసాగించారు. శవ దహనం అయ్యేంతవరకు గ్రామంలో వందలాది పోలీసులు పహారాను కొనసాగించారు. గ్రామంలోని ప్రతి వాడలో మహిళా, పురుష పోలీసులను పహారాకు నియమించారు. సూర్యానాయక్ కుటుంబ సభ్యులను, ప్రధానంగా మహిళను కూడా ఎటూ కదలనీయకుండా మహిళా పోలీసులను నియమించారు. గ్రామంలో ఎవ్వరితో కూడా మాట్లాడనీయలేదు. ఈరోజు వరకు బాధితులకు ఎఫ్ఐఆర్ కాపీ అందించలేదు. సూర్యానాయక్ మరణంపై కుటుంబసభ్యులందరిని పూర్తిగా భయభ్రాంతులకు గురి చేసి, పోలీసులు తమకు వ్యతిరేకంగా ఎటువంటి వ్రాతపూర్వకమైన ఫిర్యాదు లేకుండా చేసుకున్నారు. సూర్యానాయక్ అసహజ మరణం తర్వాత పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ కమిటీ ముందు పై విషయాలను కుటుంబసభ్యులందరూ ముక్త కంఠంతో మాకు వివరించారు. డిసెంబర్ 12న గ్రామానికి వచ్చిన ప్రసార, ప్రచురణ, మీడియా వారందరికీ విషయానే తెలియజేశామని మా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై నిజనిజాలను నిర్ధారించడం కోసం మా కమిటీ సభ్యులు చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వివరాలు సేకరించే ప్రయత్నం చేయగా ఏఎస్ఐ చంద్రారెడ్డి ఎటువంటి వివరాలు తెలుపడానికి సిద్ధపడలేదు. ఏ విషయాలైనా మా పై అధికారులు విచారిస్తున్నారు. కాబట్టి ఈ సూర్యానాయక్ మరణాన్ని అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి, విచారిస్తున్నారని చెప్పాడు. సివిల్ వివాదాల పంచాయితీలు చేయబడవని ప్రతి పోలీస్ స్టేషన్‌లో తాటికాయంత అక్షరాలతో రాసి, పోస్టర్లు పెడతారు. అటువంటి స్థితి పోలీస్ స్టేషన్‌లకు ఉంది. ఈ ఘటన పూర్తిగా కుటుంబసభ్యుల భూ వివాదం అయినందున ఇటువంటి సివిల్ కేసును చట్టవిరుద్ధంగా, అతి ఉత్సాహాన్ని ప్రదర్శించి పోలీస్ స్టేషన్‌కు సూర్యానాయక్ కుటుంబ సభ్యులను పిలిపించడం ఎస్సై సతీష్ రెడ్డి చేసిన మొదటి తప్పు. అంతేకాక పై వివాదంలో ఎస్సై సతీష్ రెడ్డి తానుగా ఒక పక్షం వహించి, రెండో పక్షంపై తండ్రీ కొడుకు లిద్దరిపై భౌతిక దాడి కొనసాగించిన కారణంగానే సూర్యానాయక్ అసహజ మరణానికి గురైనాడు. దీనికి పూర్తిగా ఎస్సై సతీష్ రెడ్డే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. మృతుడు సూర్యానాయక్ అసహజ మృతిపై 302 ఐపిసి హత్యానేరం కేసు నమోదు చేయాలి. సూర్యానాయక్ మృతిపై జరిపే విచారణను 176(1ఏ) సిఆర్పిసి చట్టం కింద జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ చేత సమగ్రమైన విచారణ జరిపించాలని కోరారు. బాధిత కుటుంబసభ్యులు ఎస్టీ కులానికి చెందినవారు కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టం చెబుతున్నట్టు తక్షణ సాయం అందజేయడంతో పాటు 30 లక్షల నష్ట పరిహారాన్ని కటుంబ సభ్యులకు అందజేయాలని పౌర హక్కుల సంఘం కమిటీ సభ్యులు లక్ష్మణ్ గడ్డం, నారాయణరావు, సురేష్ కుమార్, బాలకృష్ణ, సుదర్శన్‌లు ఉన్నారు.ఈ భవానీ పవన్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండూరు శ్రీనివాస్, మాస భాస్కర్, వెంకటేశ్వర స్వామి, ఆలయ కమిటీ చైర్మన్ మల్లోజు జగన్, శ్రీనివాస్, గడ్డం శేఖర్, జిట్ట జగదీష్, అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అయ్యప్పల అన్నదానాలు

చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన అమృతం వెంకటేశం-లక్ష్మీల కుమారుడు అమృతం మహేష్ అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్‌గుప్తా, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పర మేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, అంతటి రాము, పందుల రాజేష్, పస్తం లింగస్వామి, ఉప్పాగుల నాగరాజు, పల్సం రాజేష్,, జిట్ట శివకృష్ణ తదితరులున్నారు.

## రాచకొండ ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం రాచకొండ గ్రామంలోని స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. రంగారెడ్డి, హైద్రాబాద్, నల్లగొండ జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు రాచప్ప సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్, ఉపాధ్యక్షులు కేశెట్టి దశరథ, కోశాధికారి నిమ్మల నగేష్, రాసాల వెంకటేశం, గుంటోజు చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్, మన్నె ఇంద్రసేనారెడ్డి, నల్లబోతు మారయ్య, భారతమ్మ, పూజారి శరత్‌చంద్ర తదితరులున్నారు.

## నేడు ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

మఠంపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఉపాధి హామీపథకం 14వ విడత సామాజిక తనిఖీపై ఓపెన్‌ఫోరం నిర్వహించడం జరుగు తుందని ఎంపిడిఓ జానకిరాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉపాధిహామీ పనులు జరిగిన తీరు, నిధుల కేటాయింపు, కూలీలకు చెల్లించిన వేతనాలు తదితరఅంశాలపై క్షేత్రస్థాయిలో సామాజక తనిఖీ నిర్వహించి అధికారుల, ఉపాధి హామీ కూలీల సమక్షంలో ఓపెన్ ఫోరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పనులపై ఏమైనా సందేహాలు ఉంటే ఓపెన్‌ఫోరంలో ప్రజలుఅధికారుల దృష్టికి తీసుకురావచ్చని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాసం పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 18 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా సుప్రభాతసేవ, ఆరాధన, గోదాదేవి అమ్మ వారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, గోత్రనామాలు, సేవాకాలం, ఆరగింపుతోపాటు స్వామివారికి అమ్మవారికి అళ్వారులకు మంగళశాసనాలు నిర్వహించా రు. అలాగే దేవాలయం ప్రాంగణంలో పల్లకీసేవ అనంతరం తీర్థ ప్రసాదాల వినియోగం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఈవో ఎంపి లక్ష్మణ్ రావు, దేవస్థానం చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురభి కుషేల్, గువ్వల కిష్టయ్య, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహ రాచార్యులు, పూర్ణ.క నకయ్య, లింగయ్య, ఎల్లయ్య, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ లీకై ఎస్సీహాస్టల్‌లో మురుగు నీరు

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ పట్టణంలోని ఎస్సీ బాలుర వసతిగృహంలో డ్రైనేజీ లీకేజీతో మురుగు నీరు మొత్తం హాస్టల్‌లోకి వస్తుండటంతో ఆవరణ పరిసరాల్లో మొ త్తం మురుగు నీరుచేరి దుర్వాసన వస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. కొన్ని నెలలక్రితం హాస్టల్ సమీపంలో సిసి రోడ్డు నిర్మాణ క్రమంలో హాస్టల్ ప్రహరీగోడ దెబ్బతినటంతోపాటు డ్రైనేజీ నీళ్లు మొత్తం హాస్టల్‌లోకి వస్తున్నాయని దీనివల్ల దోమలు పెరగడమే కాకుండా అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే హాస్టల్‌లో త్రాగునీరు అందించే ఆర్వో ప్లాంట్ పని చేయడంలేదని దీనివల్ల త్రాగునీటి సమస్య ఉందని వారు తెలిపారు. సంబంధిత అధి కారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.



# నూలుపై సబ్సిడీ యదావిధిగా కొనసాగించాలి

## చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూర్ ప్రభాతవార్త:

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర పథకం( చేనేత నూలుపై 40 శాతం సబ్సిడీ)ని కొత్త ప్రభుత్వం కూడా యదావిధిగా కొనసాగించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో చేనేత కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరిగిన నూలు, రంగులు, రసాయనాల ధరతో, ఇబ్బందులు పడుతున్న చేనేత కార్మికులకు, ఉపశమనం కలిగించే విధంగా గత ప్రభుత్వం నూలు కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ, చేనేత మిత్ర పథకం పేరుతో ప్రారంభించినప్పటికీ, నూలు కొనుగోలు చేసి, నలబైరోజులకు బిల్లులు చేపనేత జౌళి శాఖ కార్యాలయంలో ఇచ్చిన రెండు, మూడు నెలలకు సబ్సీడీ డబ్బులు కార్మికుల ఖాతాలో జమ అయ్యేవని అన్నారు. ఈ పథకంలో అనేక ఇబ్బందులు ఉన్నాయని, చేనేత కార్మికుల ఆందోళన మేరకు, గత ప్రభుత్వం నిబంధనలు సవరించి, మొగ్గం నేస్తు, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుని ఖాతాలో నేరుగా రూ.2వేలు, అనుబంధ కార్మికులకు రూ.1000




చొప్పున సబ్సిడీ జమచేసిందని, కానీ ఎన్నికల కోడ్ పేరుతో అక్టోబర్ నెలనుండి ఈ పథకం నిలిచిపోయిందని తెలిపారు. చేనేత కార్మికుల ఆర్థిక ఇబ్బందులను, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గుర్తించి ఈ పథకాన్ని కొనసాగిస్తూ, ప్రతినెల కార్మికుల ఖాతాల్లో సబ్సిడీ జమ చేసేలా, ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చేనేత బీమా అమలు చెయ్యాలని, ఇండ్లు లేని నిరుపేదలకు హౌజ్ కం వర్క్ షెడ్ నిర్మాణానికి అవసరమైన నిధులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు జెల్ల నాందేవ్, చేనేత నాయకులు చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, జెల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజన, సుబ్రహ్మణ్య షష్టి

రాజాపేట ప్రభాతవార్త:

మార్గశిర మాసం సోమవారం రాత్రి భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, బుడుమ



నిశాంత్, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, పెంట వెంకటేష్, ఎక్కలదేవి సోమరాజు, బిర్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించచారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రసాద దాత సోమసాని రాజమల్లయ్య హంస దంపతులకు ప్రత్యేక కృజత్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు.

## వైభవోపేతంగా అయ్యప్ప పడిపూజ

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో హరి హర పుత్ర అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వామి మాలా దారులు అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. హరి హర పుత్ర అయ్యప్ప సేవా సమితి ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించారు. గురుస్వామి ఎం.ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, లక్ష్మీదేవి, అయ్యపప్ప స్వామిలను పూజించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, 18 మెట్ల(పడి)పై కర్పూరం వెలిగించారు. అయ్యప్ప మాల దారులకు అన్నదానం నిర్వహించారు. గురుస్వాములు మధుసూదన్ రెడ్డి, రామలింగం, విజయ్ కుమార్, సత్యనారాయణ, ఆరాని శేఖర్, బండారు రాజేంద్రప్రసాద్, బి.లక్ష్మణాచారి, టి.చంద్రశేఖర్, స్వాములు కనక రత్నం, శ్రీపతి, నాగరాజు, వీరభద్రయ్య, శివ శంకర్, బద్దిశెట్టి సంతోష్, తాడూరి నరేందర్ పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు వినతి పత్రం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, చేనేత జోలి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. చేనేత, కుటీర పరిశ్రమల కింద 5 మరమగ్గాల వారికి ఉచిత కరెంటు ఇవ్వాలని, 10 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని, వర్క్ షెడ్డు కోసం రూ.10లక్షల సదుపాయం కల్పించాలని, యార్న్ సబ్సిడీ పథకం చేనేత కార్మికునికి నేరుగా వారి ఖాతాలో రూ.50వేలు సబ్సీడీ ఇవ్వాలని, ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలన్నీ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గాడిపల్లి శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాక అధ్యక్షుడు రమేష్, ఇతర పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## రాజాపేటకు చేరుకున్న అయోధ్య రామ జన్మభూమి అక్షింతలు

రాజాపేట ప్రభాతవార్త:

అయోధ్య రామ జన్మభూమి ఆలయ ప్రారంభం సందర్భంగా సోమవారం రాత్రి శ్రీ రామ జన్మభూమి అక్షింతలు రాజాపేటకు చేరుకున్నాయి. ప్రత్యేక పాత్రలో శ్రీ స్వామివారి నామస్మరణతో రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలు ప్రత్యేక పూజల మధ్య అక్షింతలు ప్రత్యేక కరపత్రాలు వచ్చాయి. ఈనెల 26వ తేదీన మండలంలోని అన్ని గ్రామాల బాధ్యులు భక్తులు కార్యక్రమంలో హాజరై ప్రత్యేక కళాశాలలో ఆయా గ్రామాలకు తీసుకెళ్లి అక్షింతలను గ్రామానికి అందించనున్నట్లు ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, బజరంగ్దళ్ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 26వ తేదీన ఉదయం 11 గంటల వరకు శ్రీ రామకృష్ణ సాయి మందిరం వరకు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు రావాలని కోరారు.



## శబరి నగర్‌లో అయ్యప్ప స్వామి పడిపూజ


భువనగిరి ప్రభాతవార్త:



శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ మండల కాల పూజలో భాగంగా సోమవారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఉదయం గణపతి హోమం వస్త్రాలంకరణ పుష్పాలంకరణ 108 కలిశాలతో ఆవుపాలతో గంధం విభూతి అత్యంత వైభవంగా అభిషేకం నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామికి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం జరిగింది. సోమవారం దాతలుగా జడల మల్లికార్జున్, లక్ష్మి, చెన్న రాజు గీత, పంజాల సతీష్ గౌడ్ శ్రీలత, ఉట్కూరు భాస్కర్ నాగమణి, గుడిమెట్ల సంగేమశ్వరరావు సౌజన్య, బసవరాజు, రాగ రామారావు, రాధా, ఆలయ చైర్మన్ బెలిదె వెంకటేష్, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, సెక్రెటరీ దిడ్డి సత్యం, ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, ఆర్గనైజ్ సెక్రెటరీ ఇరుకుల రామకృష్ణ, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, చింత రవీంద్ర, సభ్యులు చీకటి మల్ల రాములు, మంచుకొండ వినోద్, చామ రవీందర్, పాలకుర్తి వేణుమాధవ్, అయ్యప్ప సేవకులు కొడిత్యాల నాగరాజు, ఉపేష్ చారి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## మంత్రి కోమటిరెడ్డి సన్మానించిన తంగళ్ళపల్లి రవికుమార్

భువనగిరి ప్రభాతవార్త:



రాష్ట్ర రోడ్లు భవనాల, సినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డిని సోమవారం నల్లగొండలో టీపీసీసీ మెంబర్, మాజీ ఉమ్మడి జిల్లా ప్లానింగ్ కమిటీ మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్ మంత్రికి శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నరేష్ రెడ్డి, చిదర కంటి సురేష్, మాటూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో రికార్డుల పరిశీలన

మోత్కూర్ ప్రభాతవార్త:



ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న ఉన్నతి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా స్థాయి తనిఖీ బృందం ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఉన్నతి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల నోడల్ ఆఫీసర్ గోపాల్ రెడ్డి, సీఎంఓ పెసర లింగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు అగ్గి రాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తాం : మంత్రి కోమటిరెడ్డి



తొలి సారిగా చౌటుప్పల్‌కు వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఘన స్వాగతం



**చౌటుప్పల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సారిగా నల్లగొండకు వెళ్తున్న సమయంలోమండలంలోని దంమమల్కాపురంలోని శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, డిసిసి నాయకులు పబ్బు రాజుగౌడ్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ స్వాగతం పలికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించుకున్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, కుంభకోణాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యల ఉతీసుకుంటామన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడతామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేయడం జరిగిందని, నిధుల సమీకరణ కోసం కొంత సమయం పడుతుందని, రాష్ట్రంలో అమలౌతున్న సంక్షేమ పథకాలను అన్ని కొనసాగిస్తాన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల్లో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపుతామన్న హామీని నిలబెట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఉప్పు భద్రయ్య, మొగుదాల రమేష్, అర్థం వెంకట్‌రెడ్డి, సుర్కంటి వెంకట్‌రెడ్డి, దేవ శ్యామ్‌సుందర్ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**తుంగతుర్తి, డిసెంబర్ 18 ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా ఎస్పీ శ్రీరాహుల్‌హెగ్డే ఐపిఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ శ్రీ మేక నాగేశ్వర్‌రావు, షీటీమ్స్ ఇన్‌చార్జ్ సూర్యాపేట డిఎస్‌పి పరికె నాగభూషణం ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎస్ఐ ప్రవీణ్, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో షీటీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు, పిల్లల భద్రత గురించి పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కళాబృందం చేత షీటీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీనెంబర్ 1930 గురించి సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థుల చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆట, పాటల ద్వారా కళాశాల విద్యార్ధిని, విద్యార్ధినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ముఖ్యులుగా తుంగతుర్తి ఎస్ఐ ప్రవీణ్, సూర్యాపేట షీటీమ్స్ ఏఎస్ఐ పాండునాయక్, హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ స్రవంతి, పోలీస్ సిబ్బంది, కళాబృందం ఇన్‌చార్జి ఎల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కలెక్టర్, అదనపు కలెక్టర్‌లను సన్మానించిన టిఎన్‌జీవోస్ నాయకులు

**ప్రభాతవార్త, సూర్యాపేట**

జిల్లాలో సాధారణ ఎన్నికలు సజావుగా నిర్వహించినందున జిల్లా ఉద్యోగస్తుల తరఫున సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా టిఎన్‌జీవోస్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె జానిమియా, దున్నా శ్యామ్, కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్లు సిహెచ్. ప్రియాంక, ఎ. వెంకటరెడ్డిలకు పూలగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలతో పాటు మరికొందరి ఉద్యోగులు ఆరోగ్య రీత్యా సహకరించని వారికి ఎన్నికల విధులు సడలింపు కల్పించడం సందర్భంగా కలెక్టర్‌కు టిఎన్‌జీవోస్ సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం అన ంతరావు, నాయిని ఆకాష్‌వర్మ, బచ్చలకూరి శ్రీనాథ్, షేక్ హుస్సేన్, కోడిరెక్క రమేష్, అల్లి సతీష్, లలిత, బాలాజీ, అశోక్‌బాబు, హబీబ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని కలెక్టర్‌కు వినతి

**కోదాడ రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

మండల పరిషత్ కార్యాలయ నిధులు సుమారు రూ. 40 లక్షలు దుర్వినియోగం అయ్యాయని పలువురు ఎంపిటిసిలు సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎంపిటిసిలు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎంపిపి చింత కవితారెడ్డి రూ. 40 లక్షల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన తారకరామా కాంప్లెక్స్‌కు సంబంధించిన కిరాయిలను అక్రమంగా ప్రతి నెలా మండల పరిషత్ అధ్యక్షురాలు అక్రమ బిల్లులు పెట్టి వసూలు చేస్తున్నారని, అదే విధంగా మండల పాత మండల పరిషత్ కార్యాలయంలో అనుమతులు లేకుండా అక్రమంగా షాపులు నిర్మించి అట్టి షాపులకు కిరాయికి ఇచ్చి మండల పరిషత్‌కు నామమాత్రపు కిరాయి చెల్లించి ఎంపిపి మాత్రం ఒక్కొక్కరి వద్ద నుండి సుమారు రూ. 15 వేల నుండి 20 వేల వరకు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అదే విధంగా మండల పరిషత్‌కు సంబంధించిన జనరల్ ఫండ్ నుండి ప్రతి నెల సుమారు రూ. 40 వేల నుండి 60 వేల వరకు దొంగ బిల్లులు పెట్టి స్వంతానికి వారి ఇష్టారాజ్యంగా వాడుకున్నారన్నారు. మండల పరిషత్ ఎఫ్ఎఫ్‌సి, ఎస్ఎఫ్‌సి, నిధులను మండల పరిషత్ సమావేశంలో చర్చించకుండా, తీర్మానించకుండా వారి ఇష్టానుసారంగా వారికి నచ్చిన వారి దగ్గర కమీషన్ తీసుకుని కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. మండల పరిషత్ నిధుల దుర్వినియోగంపై ప్రత్యేక అధికారులచే విచారణ జరిపించి ప్రస్తుతం మండల పరిషత్ నిధులు అక్రమంగా డ్రా చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మండలపు కృష్ణకుమారి, వైస్ ఎంపిపి మల్లెల రాణి, ఎంపిటిసిలు యరమాల క్రాంతికుమార్, సౌజన్య, గురవమ్మ, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వేముల

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 18 ప్రభాతవార్త**

ఇటీవలి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రిగా నియమితులైన పార్టీ స్టార్ క్యాంపెయినర్ నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మొదటి సారి నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల నార్కట్‌పల్లి మండలాలకు విచ్చేసిన సందర్భంగా నార్కట్‌పల్లిలో స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం ఆయనకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ల సహాయంతో ఏర్పాటు చేసిన గజమాలతో ఆయనను సత్కరించిన నాయకులు, కార్యకర్తలు జయజయ ధ్వానాలు పలికారు. కోమటిరెడ్డి నాయకత్వంలో ఆయన అండతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని వేముల వీరేశం అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు సుస్థిరమైన పాలనను అందజేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో జిల్లా అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆయన అన్నారు. పార్టీ బలోపేతానికి, గెలుపుకు కృషి చేసిన నార్కట్‌పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు అందరినీ ఆయన అభినందించారు. గత ప్రభుత్వ పాలకుల అశ్రద్ధలకు గురైన జిల్లాలోని ముఖ్యమైన ప్రాజెక్టులను పూర్తి చేసి తన విజయానికి సహకరించిన ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు. బస్‌డిపో పునరుద్ధరణ, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు వంటి అన్ని పెండింగ్ పనులను పూర్తి చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని, నల్లగొండ శాసన సభ్యుడినైనప్పటికి తన సొంత మండలం నార్కట్‌పల్లి అభివృద్ధికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని అన్నారు. ఎవ్వరికి ఎప్పుడు ఏ అవసరమైనా తాను, వేముల వీరేశం, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఎప్పుడైనా తమను సంప్రదించి వారి సమస్యలను తెలిపి పరిష్కరించుకోవచ్చని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసిలు పాశం శ్రీనివాస్ రెడ్డి, ఉండ్ర భాగ్యమ్మ లింగారెడ్డి, మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, వడ్డె భూపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, మట్టిపల్లి శ్రీనివాసులు, వేముల నర్సింహ్మా, ఇదుకుళ్ల భిక్షమయ్య, గడ్డం పశుపతి తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



**భువనగిరి ప్రభాతవార్త:** ప్రజలందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించారు. రెవెన్యూ శాఖ 4, ఉపాధి కల్పన శాఖ 3, జిల్లా పంచాయతీ కార్యాలయం, మత్స్యశాఖ, విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తా

## రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** అధికారులు, ప్రజా ప్రతినిధులకు సహకరించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మిషన్‌భగీరథ,విద్యుత్,రహదారులు,పౌర సరఫరాలు,వ్యవసాయశాఖలపై సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చట్టసభల ద్వారా శాసనాలు చేస్తుందని,ప్రభుత్వ పాలసీలు అమలుచేయడం ఉద్యోగులు బాధ్యత అన్నారు. జిల్లాలోని వివిధ శాఖలు అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకారం అందిస్తూ జిల్లా ను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అధికారులు నిస్పాక్షపాతంగా పనిచేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద పేదలకు చాలా నమ్మకం, ఆశలు ఉన్నాయి.వారి ఆశల్ని మనమందరం కలిసి నిలబెట్టాలని,తమ ప్రభుత్వం అధికారులు,ఉద్యోగులను గౌరవిస్తుందని,నిబంధనల మేరకు నడచు కొవాలన్నారు. ప్రభుత్వానికి ప్రతి రోజూ ముఖ్యమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా ప్రతినిధులు,అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు. మిషన్ భగీరథపై సమీక్షలో మాట్లాడుతూ 50వేల పైచిలుకు కోట్లు ఖర్చు చేసిన మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు తాగునీళ్లు ఇవ్వకపోవడం అత్యంత శోచనీయమన్నారు.ఏ గ్రామానికి పోయినా ప్రజలు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు.. వచ్చిన అవి కల్తీగా ఉంటున్నాయని ఫిర్యాదులు చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి,శాసనసభ్యులు వేముల వీరేశం,బత్తుల లక్ష్మారెడ్డి, మందులు సామ్యేల్, నేనావత్ బాలునాయక్‌లు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి రోజూ మిషన్ భగీరథ నీరు సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,గ్రామాల్లో రోజు తప్పించి రోజు నీటి సరఫరా జరుగుతోందని,మిషన్ భగీరథలో బోర్‌వాటర్ కలుస్తోంచని, కనగల్ మండలం జి.ఎడవల్లిలో బోర్ వాటర్ రావడం లేదు,మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరగడం లేదని తెలిపారు.మిర్యాలగూడ మున్సిపాలిటీలో మిషన్ భగీరథ ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతున్నట్లు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంత్రి స్పందిస్తూ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ స్వయంగా పర్యటించి సమస్య పరిష్కరిస్తారని కలెక్టర్ అర్.వి.కర్ణన్ తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ పైపులైన్‌లు వేసి నల్లాలు బిగించలేదని,సి.సి.రోడ్డు వేసి ధ్వంసం చేశారని,రోడ్లను పునరుద్ధించాలన్నారు. ఔరవాని,చౌడంపల్లి,నార్కట్‌పల్లి పట్టణం సూర్యనగర్ లో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగడం లేదని తెలిపారు. సక్రమంగా మిషన్ భగీరథ నీరు గ్రామాల్లో సరఫరా కావడం లేదని తెలిపారు. సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా ఎన్ని రోజులు జరుగుతుంది ఎన్ని నల్లా కనెక్షన్‌లు బిగించారు.ఎంత పరిమాణంలో నీటి సరఫరా తదితర అంశాలపై నివేదిక రూపొందించి నట్లు,గౌరవ శాసన సభ్యులకు అంద చేసి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.దేవరకొండ నియోజక వర్గం లో,తుంగ తుర్తి నియోజకవర్గం లో



కూడా మిషన్ భగీరథ నీటి సరఫరా లో సమస్యలను దేవరకొండ శాసన సభ్యులు బాలూనాయక్,తుంగతుర్తి శాసనసభ్యులు ఎం.శామ్యూల్ సమావేశం లో ప్రస్తావించారు.జడ్.పి.చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో గ్రామాల్లో నీటి సరఫరా అందడం లేదు,చిన్నచిన్న లోపాలు ఉన్నాయి సరి చేయాలని కోరారు. మిషన్ భగీరథ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ సమావేశాలు తర్వాత ప్రతి నియోజకవర్గం లో మిషన్ భగీరథ ద్వారా చేపట్టిన పనులు శాసన సభ్యులకు వివరించి సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వారం ప్రతి మండలం లో రెండు గ్రామాలు తీసుకుని ప్రజలకు మిషన్ భగీరథ శుద్ధి చేసిన నీరు తాగే లా అవగాహన కలిగిస్తామని తెలిపారు.ప్రతి రోజూ మిషన్ భగీరథ రక్షిత నీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా వానాకాలం 2023-24 సీజన్ లో ధాన్యం సేకరణ,రైతులకు మద్దతు ధర చెల్లింపుపై మంత్రి మాట్లాడుతూ రైతులకు ధాన్యం విక్రయించిన పెండింగ్ లో ఉన్న వారికి త్వరగా చెల్లింపు చేయాలని ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ ద్వారా చౌక ధరల దుకాణాల ద్వారా ఒక రూపాయి బియ్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు

సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ పేదల సమస్యలు తీర్చే డిపార్ట్మెంట్..ఎక్కడ డీలర్లు ఖాళీలు ఉండకూడదని తెలిపారు. నల్గొండ,ముషంపల్లి,ధర్మారం రోడ్డు పై మంత్రిగా మొదటి సంతకం చేశాను.పనులు ఎక్కడ వరకు వచ్చాయని మంత్రి అధికారులను వివరణ కోరారు.ఆర్థికశాఖలో ప్రాసెస్‌లో వుందని మంజూరు కాగానే టెండర్‌లు పిలిచి పనులు మొదలు పెడతామని అర్ అండ్‌బి ఇంజినీర్ ఇన్ చీఫ్ గణపతిరెడ్డి తెలిపారు.రాయ గిరి మోత్కూరు రోడ్డు పనులు,దర్వేశిపురం బ్రిడ్జి పనులు,మునుగోడ్ నియోజకవర్గంలో నూతనంగా మంజూరు చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.ఎం.ఎల్.సి.నర్సిరెడ్డి మాట్లాడుతూ మాడుగుల పల్లి నుండి మోత్కూరు రోడ్డు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని కోరారు.మనమందరం కలిసి సమస్యలు లేని నల్గొండని నిర్మిద్దాం అన్నారు. జిల్లా కలెక్టర్ అర్.వి కర్ణన్ పదోన్నతి పై ఆరోగ్య శాఖ డైరెక్టర్ గా వెలుతున్నందున శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు కలెక్టర్ సమర్థవంతంగా నిర్వహించారని,కలెక్టర్‌గా వారు అందించిన సేవలు జిల్లా ప్రజలు గుర్తుంచు కొంటారన్నారు. సమావేశంలో ఎంఎల్‌సి.నర్సిరెడ్డి,జడ్.పి.చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,శాసన సభ్యులు వేముల వీరేశం,బత్తుల లక్ష్మా రెడ్డి,ఎం.శామ్యూల్,కుందూరు జయ వీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి,సి.ఈ చెన్నా రెడ్డి,

ఎస్. ఈ.వెంకటేశ్వర్లు,అర్.ఖీబి ఇంజనీర్ ఇన్ చీఫ్ గణపతి రెడ్డి,ఎస్.ఈ.రాజేశ్వర్ రెడ్డి,ఎస్.పి.డి.సి.ఎల్.ఎస్. ఈ.చంద్ర మోహన్, డి.ఎస్. ఓ వెంకటేశ్వర్లు,జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు మంత్రికి పుష్ప గుచ్చాలు,శాలువా కప్పి సత్కరించారు.



## అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం



**నకిరేకల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

నకిరేకల్ మండల మున్సిపాలిటీలోని పన్నాలగూడెం పెద్దచెరువు పక్కన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 18వ రోజు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన కందుకూరు యాదగిరి స్వామి లకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునందన్‌రెడ్డిస్వామి, ఆరాల వెంకన్న గురుస్వామి, నారి రామచంద్ర గురుస్వామి, శేషరాజుపల్లి వీరస్వామి స్వామి, గోపిశెట్టి గిరి స్వామి, బొప్పిడి శ్రీనివాస్ రెడ్డి, రావిరాల దయాకర్ స్వామి, జగదీశ్ స్వామి, రామకృష్ణారెడ్డి, స్వామి కిరణ్ స్వామి, రావిరాల మల్లయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సర్వ ఆనంద్ కుటుంబానికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ



**కట్టంగూర్,డిసెంబర్ 18, ప్రభాతవార్త**

ఇటీవల మృతిచెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సర్వ ఆనంద్ కుటుంబాన్ని సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వ రా మ ర్శిం చా రు. ఈమేరకు కట్టంగూర్ మండలకేంద్రంలోని ఆనంద్ గృహంలో ఆనంద్‌శారద దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. ఈసందర్భంగా ఆనంద్ కుటుంబసభ్యులను ఓదార్చి ఆనంద్ మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి,కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్,మర్రి రాజరత్నం,గుండు శేఖర్‌గౌడ్,అంతటి రామకృష్ణ, ఐతగోని సైదులు,ఆనంద్ కుటుంబసభ్యులు సర్వ కరుణాకర్, కమలాకర్, కళాధర్, సోదరుడు అశోక్ తదితరులు ఉన్నారు.

## కెజిబివి విద్యార్థినికి జాతీయస్థాయిలో అవార్డు

### సత్తాచాటిని కట్టంగూర్ కెజిబివి విద్యార్థిని




**కట్టంగూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న జాతీయ స్కూల్ గేమ్స్ క్రీడలలో కట్టంగూర్ కెజిబివికి చెందిన విద్యార్థిని ఎన్.ఆమణి కరాటే పోటీల్లో కాంస్య పథకాన్ని సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని మండల విద్యాధికారి మేక నాగయ్య, ప్రత్యేకాధికారిణి నీలాంభరి, కరాటే మాస్టర్ అంతటి సోములుగౌడ్, కెజిబివి పిఇటి బజ్జూరి సుజాతలు అభినందించారు. అదేవిధంగా కెజిబివి విద్యార్థిని దేశస్థాయిలో గుర్తింపును తీసుకురావడంపై ఎంఇఓ కెజిబివి ప్రత్యేకాధికారిణి, పిఈటిని అభినందించారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి డిసెంబర్ 18 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువ ంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కువ ార్, మట్టపల్లిం ావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచాం ర్యులు, బదరీనాం ాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



---

# తెలంగాణ రాష్ట్ర క్యాట్కో ఈసి మెంబర్‌గా షేక్ సైదా

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల ఈసి మెంబర్‌గా కుదునూరు పట్టణానికి చెందిన షేక్ సైదా నియమింపబడ్డారు. వినియోగదారుల సంఘాల సమాఖ్య(క్యాట్కో) కార్యవర్గ సమావేశం ఆదివారం రెడ్‌క్రాస్ సొసైటి భవనం, మాసబ్ టా ్యంక్, హైద్రాబాద్‌నందు కో చైర్మన్ శంకర్‌లాల్ చేరశ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గసభ్యుల పరిచయ కార్యక్రమం, కార్యదర్శి నివేదికపై చర్చ ఆమోదం నిర్వహిం చారు. అంతేగాకుండా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం కార్యక్రమం గురించి ప్రణాళిక మరియు కార్యవర్గంను ఖాళీల మొత్తం పూరించుట ఇతర అంశాలపై చర్చ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా క్యాట్కో ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో కార్యక్రమాలు నిర వ్హహించాలని రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులకు చైతన్యం కలిగించి వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, వినియోగదారుల సంఘాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర నీటిపారుదలశాఖ మరియు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించాలని తీర్మానం చేశారు. డిసెంబర్ 24నజరిగే జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పాల్గొనేలా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో నీలం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర క్యాట్కోజనరల్ సెక్రటరీ గౌరీ శంకర్, జయకుమార్, అడ్వకేట్ పి. సంపత్‌కుమార్, క్యాటో ్కో వైస ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నరేష్‌కుమార్ పాల్గొన్నారు.




---

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని, దీనికి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు కృషి చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రధానంగా ప్రాజెక్ట్‌లు అసంపూర్తిగా నిలిచిపోయాయని, ఎస్ఎల్బీసి టెన్నల్ పనులు, ఎడమకాలువ పరిధిలోని లిఫ్టుల నిర్వహణ, వరదకాల్వ మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. పట్టణాల్లో నిలిచిపోయిన అంతర్గత డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేపట్టాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యా, వైద్యం, రోడ్లు, ఉద్యోగావకాశాలు, కరెంట్ సమస్యలను పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ కోసం లబ్దిదారుల నుండి డిడిల రూపంలో నగదును స్వీకరించిందని, అ లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయాలను సేకరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు నూకల జగదీష్‌చంద్ర, మూడావత్ రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రాంమూర్తి, శశిధర్‌రెడ్డి, వరలక్ష్మి, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.



---

# మిషన్ భగీరథ తాగునీటి వ్యవస్థను మెరుగుపర్చాలి: ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

ప్రతి ఇంటికి శుద్దమైన తాగు నీరందిస్తామన్న మిషన్ భగీరథ పథకం అందులో విఫలమైందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంలో అయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సరిగా తాగునీరు అందడం లేదని, విడుదల చేసిన నీరు కలుషితమవుతుందని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అయన తెలిపారు. ఇంటింటికి శుద్దమైన త్రాగునీరు ప్రతి రోజు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని రోడ్లు, భవనాలశాఖ , సినిమా టోపిగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. వెంటనే స్పందించిన మంత్రి మిర్యాలగూడ నియోజకవర్గం తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు.



---

# ఆర్థిక సహాయం అందజేత

*నూతనకల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన ఉగ్గిడి గంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గ్రామసర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం నాయకులు పన్నాల సైదిరెడ్డి5000 రూ పాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గురవయ్య, శ్రీనివాస్, మృతుని కుటుంబ సబ్యులు తదితరులు పాల్గొన్నారు.



---




# వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త*



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్లలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరసా ్వమి దేవాలయంలో సోమవారం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మ ణ్యస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సాంప్రదాయసిద్ధంగా భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవం జరపగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు పాల్వాయి శ్రీనివాస్, పాల్వాయి రమేష్‌లు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

---

# వ్రత నియమాలను చెప్పిన గోదాదేవి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవేణుగోపాలసీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాసం ప్రవేశించి రెండవరోజు సందర్భంగా పూజలు కొనసాగాయి. తెల్లవారుజామున గోదాఅమ్మవారిని పూలమాలలతో అలంకరించి మండపంలో వేంచేసి పూజలు జరిపారు. భక్తులు ఆచరించవలసిన నియమాలను 'వైయత్తు వాల్‌వీర్ ఘల్'పాశురంలో పూలను ధరించడం, పాలు, పెరుగు ఆహారంగా తీసుకోమని, కఠోర నియమాలు పాటిస్తామని నేటి పాశురంలో తెలిపింది. ఉదయం విష్ణుసహస్రం, గోదా రామానుజ అష్టోత్తరాలతో పూజలు జరిపి గోదాదేవిని పల్లకీలో దేవాలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణగావించారు. శ్రీనివాసాచార్యులు ముకుందమాలశ్లోకాలను పఠిస్తూ దివిటీలతో పల్లకీసేవ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, సిబ్బంది సీత, శ్రీనివాస్, అర్చకులు నర సింహా చార్యులు, భక్తులుఅశోక్, సూర్య, ప్రకాశ్‌రావు, అరవిందరెడ్డి, భిక్షం, మహిళలు వంకాయల పద్మ, భారతమ్మ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

---

# చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్)



*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) సోమవారం తన నివాసంలో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధానకార్యదర్శి పరంగి రాము కుమార్తెలైన చిన్నారులు రూపశ్రీ, రాజశ్రీల పుట్టిన రోజు సందర్భంగా అశీర్వదించారు. తమ పుట్టిన రోజును తెలిపేందుకు ఎమ్మెల్యే వద్దకు వచ్చిన చిన్నారులు కేక్‌లు స్వీట్లు కాకుండా బిఎల్‌అర్ ఇచ్చిన పిలుపు మేరకు నోట్‌బుక్‌లు, పెన్నులు అందజేయడంతో హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వారిని అశీర్వదించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్‌లున్నారు.

# దళితుల భూమిని ఆక్రమించుకోవడం తగదు

కొండమల్లేపల్లి 18 ప్రభాతవార్త

నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దళితులకు చెందవలసిన వ్యవసాయ భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించుకోవడం తగదని దేవరకొండ డివిజన్ మాల మహానాడు నాయకులు సోమవారం అన్నారు. ఇతరులు అన్యాక్రాంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న తమ భూమిని తిరిగి ఇవ్వాలని కోరుతూ నిరసన దీక్ష చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి వారు సంఘీబావం తెలిపి మాట్లాడారు. గుమ్మడవెల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 78లో గల 6 ఎకరాల ఒక గుంట, సర్వే నెంబర్ 79లో 10 గుంటలు మొత్తం 6 ఎకరాల 11 గుంటల భూమిని 1959లో వారి భాగస్తుల నుండి ముదును సుగుణయ్య, ముదును అంజయ్యలు కొనుగోలు చేసి గత 60 సంవత్సరాలుగా అనుభవదారు కాలంలో ఉండి నేటి వరకు ఆ భూమిని సేద్యం చేసుకుంటూ ఇక్కడే జీవిస్తున్నారు. అదే భూమిలో వారి పూర్వీకుల సమాధులు, ప్రస్తుతం వారు నివసిస్తున్నటువంటి గృహాలు కలిగి ఉన్నారు. గతంలో తహసీల్దార్ సర్వే రిపోర్టులు, ఫీల్డ్ రిపోర్టులు కూడా ఈ యొక్క భూమి దళితులకే చెందినదిగా పత్రాలు కూడా సమర్పించడం జరిగిందని తెలిపారు. అన్ని హక్కులు ఆ భూమిపై దళితులకే చెందుతాయని అన్నారని తెలిపారు. ఈ మధ్య కాలంలో ఇట్టి భూములు ఇతరులకు చెందినవని ఈ దళితుల భూమి మీదకు వెళ్లి వారి సమాధులను, ఇండ్లను ధ్వంసం చేసే ప్రయత్నం చేసి అక్కడ



నివసిస్తున్నటువంటి దళిత ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేయడం ఎంతో దారుణమన్నారు. ఈ దళితుల భూమి విషయంలో ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి దళితులకు న్యాయం చేయాలని నాయకులు కోరారు. ధరణి ద్వారా భూమి సాగు చేసుకున్నటువంటి వారికి అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు ఏకుల సురేష్, ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, అధ్యక్షులు చంద్రమౌళి, భూతం సైదులు, జాగటి యాదగిరి, పెరమాళ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి ప్రభుత్వ పనులకు ఇసుక వెళ్లేది ప్రైవేట్ వ్యక్తులకు

నాగారం 18 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుంచి మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రభుత్వ పనుల నిమిత్తం సోమవారం తహసీల్దార్ బ్రహ్మయ్య ఐదు ట్రాక్టర్లకు అనుమతి ఇచ్చారు. అనుమతి ప్రభుత్వ పనులకు అయినప్పటికి ఇసుక వెళ్లేది మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు అని మండల ప్రజలు బాహాటంగా పోతున్నారు. ట్రాక్టర్ యజమానులు మాత్రం ఎటువంటి భయం లేకుండా యధేచ్ఛగా ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాగుల ప్రభుత్వ అధికారి ఉండి ప్రతి ట్రిప్పుకు రసీదు ఇచ్చి పంపించాలి. అదేవిదంగా అనుమతి తీసుకున్న చోటుకి ఇసుక వెళ్తుందా లేదా అనేది తెలుసుకోవాలి.



అధికారులు అనుమతి ఇచ్చి వదిలేయడంతో ట్రాక్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇసుకను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇసుకను పక్కదారి పట్టించిన ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన జిల్లా ప్యానల్ బృందం

నాగారం 18 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలను సోమవారం జిల్లా ప్యానల్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా ప్యానల్ బృందం నోడల్ అధికారి ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో పాఠశాల రికార్డులను పరిశీలించి ఆరవ తరగతి నుంచి ఇంటర్ తరగతుల వారిగా అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉన్నతి డైరీ, లెసన్‌ప్లాన్, ప్రగతి పత్రాలు, నోట్‌బుక్స్, బోధనను పరిశీలించి సలహాలు సూచనలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్లో చదివే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ బృందం సభ్యులు భాగ్యలక్ష్మి, ప్రమీల, శంకరనాయక్, షరీఫ్, బాలరాజు, పాఠశాల ప్రిన్సిపల్ కుంట రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి ప్రభుత్వ పనులకు ఇసుక వెళ్లేది ప్రైవేట్ వ్యక్తులకు

నాగారం 18 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుంచి మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ప్రభుత్వ పనుల నిమిత్తం సోమవారం తహసీల్దార్ బ్రహ్మయ్య ఐదు ట్రాక్టర్లకు అనుమతి ఇచ్చారు. అనుమతి ప్రభుత్వ పనులకు అయినప్పటికి ఇసుక వెళ్లేది మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు అని మండల ప్రజలు బాహాటంగా పోతున్నారు. ట్రాక్టర్ యజమానులు మాత్రం ఎటువంటి భయం లేకుండా యధేచ్ఛగా ఇసుకను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాగుల ప్రభుత్వ అధికారి ఉండి ప్రతి ట్రిప్పుకు రసీదు ఇచ్చి పంపించాలి. అదేవిదంగా అనుమతి తీసుకున్న చోటుకి ఇసుక వెళ్తుందా లేదా అనేది తెలుసుకోవాలి. అధికారులు అనుమతి ఇచ్చి వదిలేయడంతో ట్రాక్టర్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇసుకను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇసుకను పక్కదారి పట్టించిన ట్రాక్టర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధ్యాయునిపై చర్య తీసుకోవాలి

మోతె, డిసెంబర్ 18, ప్రభాతవార్త:


విద్యార్థులకు పాఠాలు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు సొంత పనులకు విద్యార్థిని ఉపయోగించుకోవడంతో విద్యార్థి గాయాలపాలైన సంఘటన సోమవారం మోతె మండలం రాఘవాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మోతె మండలం రాఘవాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నిమ్మల శ్రీనివాస్ ఆ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి బూడిద బాను కౌశిక్‌ను కరివేపాకు తీసుకు రమ్మని ఉపాధ్యాయుడు పంపడంతో చెట్టు ఎక్కి కాలుజారి క్రింద పడిపోగా తలకు గాయా లయా య్యి. బాలుడు తండ్రి బూ డిద లింగయ్య మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్పాల్సిన ఉపాధా య్యులు విద్యార్థులను సొంత పనులకు ఉపయోగించుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. విద్యార్థులకు సొంత పనులకు ఉపయోగించి ఉపాధ్యాయుడు నిమ్మల శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# సూర్యాపేట వార్త

## ఉద్యమ రథసారథిని సన్మానించిన నాయకులు

పెన్‌పహాడ్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ రథసారథి, జన సమితి పార్టీ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరాం ను సూర్యాపేట ఎస్సీ సెల్ కన్వీనర్ బచ్చలకూరి గోపి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సూర్యానారాయణ హైదారాబాద్‌లోని తన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారిని ఆయన అభినందించారు.

## ఈ నెల 22న సర్వసభ్య సమావేశం

పెన్‌పహాడ్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:

ఈ నెల 22న ఎంపీపీ నెమ్మాది బిక్షం అధ్యక్షతన మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో మండలంలోని గ్రామాల్లో గత మూడు నెలల నుండి జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష, భవిష్యత్తు ప్రణాళిక అంశాలు గ్రామాల్లోని సమస్యలపై



పున: పరిశీలన ఉంటుందని కాబట్టి అన్ని శాఖల మండల, క్షేత్ర స్థాయి అధికారులు అన్ని గ్రామల ఎంపీటీసీలు, సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు సకాలంలో సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మిర్చి తోట పరిశీలన

మోతె, డిసెంబర్ 18, ప్రభాతవార్త:



మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో బొర్రా మైసయ్య రైతుకు చెందిన మిర్చి తోటకు గుర్తు తెలియని వ్యక్తులు క్రిమిసంహారక మందులు పిచికారి చేశారు. పంట దెబ్బతినడంతో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు మిర్చి తోటను పరిశీలించి జరిగిన సంఘటన వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ డైరెక్టర్ నూకల మధుసుదన్‌రెడ్డి, సిరికొండ గ్రామశాఖ నందిగామ కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ బొర్రా మధుసుదన్, వార్డు మెంబర్ కొమరగిరి గోవర్ధన్, కొప్పురాజు, సతీష్‌బాబు, నూకల ఉపేందర్‌రెడ్డి, గునగంటి వెంకటనారాయణగౌడ్, నందిగామ రాంరెడ్డి, బొడుపుల పుల్లయ్య, అభిమళ్ల వినోద్, ఉప్పుల వినోద్, జింక మహేష్, నూకల రాజిరెడ్డి, షేక్ జమాల్, నూకల బాన్ సుందర్‌రెడ్డి, యాట సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములు, అసైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించాలి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపొంది, ప్రభుత్వ విప్‌గా నియామకమైనందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో విజయోత్సవ ర్యాలీ, సమావేశం నిర్వహించారు. దీంతో పాటు మండల కేంద్రంలో పలు కుల సంఘ భవనాలకు ఆరోగ్య ఉప కేంద్రన్ని, పలు సీసీ రోడ్లలకు శంకుస్థాపనలు చేశారు. ఇదే సందర్భంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు బీర్ల ఐలయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. మండల కేంద్రంలోని నూతన ఆరోగ్య ఉపకేంద్రం, ముదిరాజుల సంఘ భవనం, వీరనారి చాకలి ఐలమ్మ, ఆదర్శ రజక సహకార సంఘ భవనం, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘ నూతన భవనాలను ప్రారంభించారు. వీటితో పాటు సిసిరోడ్లుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఆత్మకూరు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బునాది కాలువ పనులను ఈ వచ్చే నెలలో ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం నుండి నిధులు ఉన్న లేకున్నా నా సొంత నిధులతో పునాది గాని కాలువ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. 50 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించిన ఆత్మకూరు మండల ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన గెలుపుకు కృషి చేసిన ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ నిధులతో పాటు బీర్ల ఫౌండేసన్‌తో గ్రామాలు అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటిసి కె.నరేందర్ గుప్త, కాంగ్రెస్ అధ్యక్షుడు వై.లక్ష్మారెడ్డి, సర్పంచ్ జే.నగేష్, పాక్స్ ఛైర్మన్ జే.శేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బి.పద్మ, నాయకులు కె.అనంతరెడ్డి, ఎం.సిద్ధులు, పిమల్లేశం, వివిధ ఉల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన కోసం వెంటనే నిధుల కేటాయించాలి: సీపీఎం

**వలిగొండ ప్రభాతవార్త:**



నూతన ప్రభుత్వం, నూతన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మూసీ ప్రక్షాళనకు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రత్యామ్నాయంగా ఉన్న గోదావరి జలాలను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ కోరారు. సోమవారం సీపీఎం మండల వర్గ సమావేశం కల్యూరి రామచందర్, కందడి సత్తిరెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మూసి ప్రక్షాళన కోసం అనేక వాగ్దానాలు చేసి వాటిని నెరవేర్చలేకపోయిందని, మూసి ప్రక్షాళన జరిపించాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలను నిర్వహించామని, జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర ద్వారా ప్రజల్లో విస్తృతంగా చర్చ నిర్వహించినప్పటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన కోసం ఏనాడూ పట్టించుకోలేదని, దీంతో ఈ ప్రాంత ప్రజలు రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని, నూతన ప్రభుత్వం వెంటనే మూసి ప్రక్షాళనకు చర్యలు చేపడుతుందని, స్థానిక ఎమ్మెల్యే మూసి ప్రక్షాళనకు ప్రత్యామ్నాయ, నీటి వనరుగా ఉన్న గోదావరి జలాలను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తగిన నిధుల్ని తీసుకువచ్చి వెంటనే మూసి ప్రక్షాళన కోసం చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అనేక స్థానిక సమస్యలు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని, వీటన్నిటిపై నూతన ప్రభుత్వం, నూతన ఎమ్మెల్యే వెంటనే దృష్టి సారించి వేగంగా పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలం రెడ్డి, కూర శ్రీనివాస్, మండ కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, గాజుల ఆంజనేయులు, మొగిలిపాక గోపాల్, కల్యూరి ముత్యాలు, కర్ణకంటి యాదయ్య, కవిడే సురేష్, దొడ్డి బిక్షపతి పాల్గొన్నారు.

# పథకాలపై అవగాహన కల్పించడానికే వీక్షిత్ సంకల్ప యాత్ర

**అడ్డగూడూరు, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పకాల అమలుపై గ్రామాల్లో అవగాహన కల్పించడమే వీక్షిత్ సంకల్పయాత్ర ఉద్దేశ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీ.వీ.శ్యాంసుందర్ అన్నారు. సోమవారం మండలం కేంద్రంలో వికసిత్ భారత్ స్ర్కీన్ పై ప్రత్యక్ష ప్రసారంను ఆయన వీక్షించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ధిదారులు చేరుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం జారీ ప్రచారానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రచారం కొరకు మూడు వేల వాహనాలతో రెండు నెలల పాటు ప్రచారం కొనసాగించనున్నట్లు తెలిపారు. రూ.2.5 లక్షలు గ్రామపంచాయతీలు, 15వేలకే పట్టణ ప్రాంతాలను కలుపుతూ యాత్ర కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పోషన్‌అభియాన్, ఉజ్వల 2.0 పీఎం ఆవాస్ యోజన తదితర పథకాల మీద స్టాళ్ళను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఏ ఒక్కరు కూడా ప్రభుత్వం పథకాలు అందకుండా దూరంగా ఉండకూడదనే ఉద్దేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, తుంగతుర్తి అసెంబ్లీ, కో.కన్వీనర్ కూరాకుల వెంకన్న, మాజీ జిల్లా కార్యదర్శి లింగాల శ్యాంసుందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడు శంకర్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మరాఠి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండలానికి అండగా ఉంటా



**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యేగా గెలుపొంది, ప్రభుత్వ విప్‌గా నియామకమైనందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో విజయోత్సవ ర్యాలీ, సమావేశం నిర్వహించారు. దీంతో పాటు మండల కేంద్రంలో పలు కుల సంఘ భవనాలకు ఆరోగ్య ఉప కేంద్రన్ని, పలు సీసీ రోడ్లలకు శంకుస్థాపనలు చేశారు. ఇదే సందర్భంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులు బీర్ల ఐలయ్యని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరైయ్యారు. మండల కేంద్రంలోని నూతన ఆరోగ్య ఉపకేంద్రం, ముదిరాజుల సంఘ భవనం, వీరనారి చాకలి ఐలమ్మ, ఆదర్శ రజక సహకార సంఘ భవనం, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘ నూతన భవనాలను ప్రారంభించారు. వీటితో పాటు సిసిరోడ్లుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఆత్మకూరు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బునాది కాలువ పనులను ఈ వచ్చే నెలలో ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం నుండి నిధులు ఉన్న లేకున్నా నా సొంత నిధులతో పునాది గాని కాలువ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. 50 వేల మెజార్టీ ఇచ్చి గెలిపించిన ఆత్మకూరు మండల ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తన గెలుపుకు కృషి చేసిన ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ నిధులతో పాటు బీర్ల ఫౌండేసన్‌తో గ్రామాలు అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జెడ్పీటిసి కె.నరేందర్ గుప్త, కాంగ్రెస్ అధ్యక్షుడు వై.లక్ష్మారెడ్డి, సర్పంచ్ జే.నగేష్, పాక్స్ ఛైర్మన్ జే.శేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బి.పద్మ, నాయకులు కె.అనంతరెడ్డి, ఎం.సిద్ధులు, పిమల్లేశం, వివిధ ఉల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# డీసీసీబీ చైర్మన్‌కు ఘనంగా సన్మానం

**ఆలేరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**



ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార సంఘాల బ్యాంక్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి జాతీయ ఉత్తమ అవార్డుకు ఎంపిక అయిన సందర్భంగా ఆలేరు పీఏసీఎస్ చైరమన్ మొగులగాని మల్లేష్ సోమవారం రోజున గొంగిడి నిలయంలో శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. శాలువాతో సత్కరించారు. వారి వెంట విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయ ఘాట్ రోడ్డులో ప్రమాదం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డు నెంబర్ రొండు మూల మరుపులులో రెండు కార్లు ఢీ ఒకే ఘాట్ రోడ్‌లో రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తూ మూలమరుపులలలో ప్రమాదానికి గురయ్యాయి. ఒక్కో కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నారు. ప్రమాదానికి గురైన వారిలో ఒక కారు హైదరాబాద్‌కు చెందిన వారిదిగా, మరొక కారు జనగామకు ఎందిన వారుగా తెలుస్తుంది. పలువురికి చిన్న చిన్న గాయాలు కాగా ఒకరికి తీవ్రంగా గాయాలు అయినట్టుగా ప్రమాదంలో గాయపడిన వారు తెలిపారు. వెంటనే ప్రమాదం జరిగిన స్థలానికి ఆలయ ఎస్‌పీఎఫ్ సిబ్బంది ఏఎస్ఐ రాజయ్య చేరుకుని గాయాలు అయిన వ్యక్తులను భువనగిరి హాస్పిటల్‌కి పంపినట్టుగా తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించగా ఈ ఘటనపై స్థానియ యాదగిరిగుట్ట పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

# జాతీయ అండర్ 17 ఫుట్ బాల్ జట్టుకి ఎంపికైన అక్షిత

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

బీహార్‌లో జరిగే జాతీయ అండర్ 17 ఫుట్ బాల్ జట్టుకు అక్షిత ఎంపిక కావడం జరిగింది. భూదాన్ పోచంపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన వై.అక్షిత అండర్ 17 రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను, త్వరలో బీహార్‌లో జరిగే ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపిక చేయడం జరిగింది. అక్షిత ఎన్నికైనందుకు గాను భూదాన్ పోచంపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, పిడి భావన, ఇతర అధ్యాపకులు అభినందించారు.



# సాగుదారులకే రైతుబంధు అందించాలి

## - సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*



రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకొని జీవిస్తూ సాగు రైతులకు మాత్రమే రైతుబంధు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ధనుంజయనాయుడు,వ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా ప్రధానకార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు.సోమవారం ఆయన నేరేడు చర్లలో మాట్లాడుతూ తెలంగాణవ్యాప్తంగా ఒక కోటి 43లక్షల ఎకరాల భూమికి ప్రతి 6నెలలకు ఒకసారి రూ.7వేల కోట్ల 15లక్షలు రైతుబంధు ద్వారా అందిస్తున్నారని,నిజానికి సాగుకు యోగ్యమైన భూమి కేవలం 53లక్షల 51వేల ఎకరాలు మాత్రమే అని ఇందుకు కేవలం రూ.2వేల కోట్ల 67లక్షలుమాత్రమే ఖర్చవుతుందని,దున్నేవానికి రైతుబంధు పథకం వర్తించేటట్లుగా చర్యలు తీసుకుంటే దాదాపురూ.4వేల కోట్లు ప్రభుత్వానికి ఆదా అవుతుందని ఆయన తెలిపారు.10 ఎకరాలు ఉన్న రైతులకు రైతుబంధు ఇచ్చి ఆ తర్వాత సీలింగ్ ఏర్పాటు చేయాలని,వ్యవసాయం చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న భూములను కౌలుకు ఇచ్చుకొని పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లినవారికి కూడా రైతుబంధు ఇవ్వకుండా అట్టి పొలాన్ని కౌలు చేస్తున్న కౌలురైతుకు రైతుబంధు పథకాన్ని వర్తింపజేయాలని,నూతనంగా ఏర్పడ్డ కొత్త ప్రభుత్వం మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారని,నమ్మి ఓట్లువేసిన ప్రజల ఆశలను వమ్ము చేయకుండా ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టో తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు.ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా నమోదుపై బిఎల్ఓలకు శిక్షణ

*వేములపల్లి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):*



భారత రాజ్యాంగంలోని 324, 325,326 అధికరణ ప్రకారం, ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి 18ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని మండల తహశీల్దార్ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌శర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ లెవల్ ఆఫీసర్స్, సూపర్‌వైజర్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన ఏ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయకుండా ఉండడం అనేది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఓటర్ల నమోదు మార్పులు, చేర్పులు, బిఎల్ఓ యాప్ మార్పు తదితర అంశాలపై స్పెషల్ సమ్మరీ రివిజన్ ఏర్పాటు చేసి బిఎల్ఓలకు మాస్టర్ ట్రైనర్‌లచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి బిఎల్ఓ మీ ప్రాంతంలోని అన్ని విషయాలపై సమగ్రమైనటు వంటి అవగాహన కలిగి ఉండి ఫాం 6,7,8లకు సంబంధించిన ఓటర్ల నమోదుపై అవగాహన ఏర్పరుచుకుని క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని ఓటర్ల జాబితాను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, జనార్దన్, గోవర్ధన్‌రెడ్డి, నాయబ్ తహశీల్దార్ నిర్మలదేవి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌లు మహేందర్‌రెడ్డి, స్పందన, ఫాతిమాతో పాటు కార్యాలయ సిబ్బంది, సూపర్‌వైజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలి: తహశీల్దార్ షేక్ జమీరొద్దిన్

*మాడ్గులపల్లి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):*



బూత్‌స్థాయి అధికారులు తమ ప్రాంతంలోని అన్ని విషయాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండి క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బంది లేకుండా తప్పులు లేకుండా ఓటర్ల జాబితాను నమోదు చేయాలని మండల తహశీల్దార్, ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి షేక్ జమీరొద్దిన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని ఎంఆర్‌సి భవనంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మాస్టర్ ట్రైనర్లతో బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లకు స్పెషల్ సమ్మరీ రివిజన్ -2పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కోటేశ్వరి, మాస్టర్ ట్రైనర్లు రామచంద్రు, వెంకటరెడ్డి, సైదులు, శ్రీనివాస్, సూపర్ వైజర్లు అక్తర్ ఆలీ, రేణుక, దామోదర్‌లతో పాటు బిఎల్ఓలు పాల్గొన్నారు.

# సైదులు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది: పాదూరి కిరణ్‌రెడ్డి

*వేములపల్లి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):*



కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉండి ఆదుకుంటామని మొల్కపట్నం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాదూరి కిరణ్‌రెడ్డి అన్నారు. వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన కన్నెబోయిన తిరుపతయ్య అల్లుడు రావుల సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాదూరి కిరణ్‌రెడ్డి సోమవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.కాంగ్రెస్ నాయకులు భారీ పాండు కందిమల్ల రవీందర్‌రెడ్డి, కొమ్మనబోయిన ఆంజనేయులు, మామిడి అర్జున్, బొమ్మగాని జానకిరాములు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*మాడ్గులపల్లి, డిసెంబర్ 18 (ప్రభాతవార్త):*



మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన నన్నెబోయిన ఎల్లమ్మ(76) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలిసిన గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి దహన సంస్కారాల నిర్వహణకు కుటుంబసభ్యులకు రూ.5వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మంగ నాగరాజు, నాయకులు నన్నెబోయిన సైదులుయాదవ్, చంద్రయ్య, అచ్చయ్య, నాగయ్య, శ్రీనయ్య, సైదయ్య, కేసాని లక్ష్మయ్య, వల్లపుదాసు దేవయ్య కిన్నెర శంకర్, రాచూరి యాదగిరి, నాగిళ్ల లింగయ్య, పాంపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లకు చేరిన అయోధ్య అక్షింతలు

## ఊరేగింపు కోసం నేడు సమావేశం

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*



అయోధ్య రామమందిరం నుండి కలశాలలో అయోధ్య అక్షింతలను నేరేడుచర్ల శివాలయానికి చేరాయి.కలశాలలో వచ్చిన అక్షింతలను భక్తులు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు.శివాలయంలోని ఆంజనేయస్వామి సన్నిధిలో అక్షింతలను ఏర్పాటు చేసి మూడురోజులపాటు పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు.ఈ అక్షింతలను నేరేడుచర్ల పట్టణంలో ఊరేగింపు చేయడానికి,భక్తులకు పంపిణీ చేయడానికి ఈనెల 19న శివాలయంలో అయోధ్య తీర్థ క్షేత్రట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు,మెట్టు వేణుగోపాల్‌రెడ్డి,వాసవి వనితాక్లబ్ అధ్యక్షులు కొత్త లక్ష్మణ్,శ్రీలత,కందిబండ శ్రీనివాసరావు,అంజయ్య,రాచకొండ శ్రీనివాసరావు, సత్యనారాయణ,గోపాలకృష్ణ,మాశెట్టి మోహన్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తోమాలసేవ ఉత్సవం

*మేళ్ళచెరువు డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*



స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా తోమాలసేవ ఉత్సవం,శ్రీగోదాదేవి రచించిన తిరుప్పావైపాశుర ప్రవచనములు,వరనములు,పంచామృత శతనామాలతో కుంకుమార్చనలు,నక్షత్ర హారతులు,దైవనామస్మరణ భజనలు,గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి.శ్రీఇష్టకామేశ్వరీసమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు,బిళ్వ అర్చనలు ,సుబ్రహ్మణ్య షష్టిసందర్భంగా ప్రత్యేక అర్చనలు,పూజలు వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన్ నక్షత్రమాచార్యులు,యాతవాకిళ్ల భానుకిరణశర్మ,కొంకపాక శివప్రష్మవర్థనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెలనర్సింహారెడ్డి,నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,దాసరి శ్రీనివాసరావు చందన దంపతులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో ఆటోడ్రైవర్ల రాస్తారోకో

*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 18 (ప్రభాతవార్త)*



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం పట్ల తాము ఉపాధి కోల్పోయామని,ఉపాధి కల్పించాలని సోమవారం నేరేడుచర్లలో మిర్యాలగూడ-కోదాడ జాతీయ రహదారిపై నేరేడుచర్ల,పాలకీడు,గరిడేపల్లి మండలాల ఆటోడ్రైవర్లు రాస్తారోకో చేశారు.ఉపాధి కోల్పోయినటువంటి డ్రైవర్లకు నెలకు రూ.15వేలు ఆర్థిక సహాయం అందించాలని బీమా,ఫిట్‌నెస్ ఉచితంగా అందించాలని,మృతి చెందిన ఆటోడ్రైవర్లకు రూ.20లక్షల బీమా కల్పించాలని,అనుభవం కలిగిన ఆటోడ్రైవర్లకు ఆర్టీసి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేశారు.ఈ రాస్తారోకోలు బీఎస్పీ జిల్లా ఇంఛార్జ్ రాపూర్ నవీన్,ఆటోడ్రైవర్ల యూనియన్ నాయకులు హఫీజ్,శ్రవణ్,నరేష్,మహేష్,సైదా ,ఇబ్రహీం,సంజీవరెడ్డి,నాగార్జున,నవీన్,వెంకన్న,శంకర్,కిషన్ పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన దళిత బంధు బాధితులు

**తిరుమలగిరి 18 ప్రభాతవార్త**

దళిత బంధు పథకంలో తమకు మంజూరైన డబ్బుల నుండి జీఎస్టీ డబ్బులు కాజేసిన ఏజెన్సి ముందు తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన 12 మంది దళిత బంధు లబ్దిదారులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు పథకంలో మొదటగా గొర్రెలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నామని అవి త్వరగా రావని కిరాణా షాపు పేరిట యూనిట్‌ను మార్చి తమకు రావాల్సిన దళిత బంధు పథకం మొత్తం డబ్బులు 9,90,000 రూపాయలు రావాల్సి ఉండగా అందులో నుండి మొత్తంలో కేవలం 7,30,000 రూపాయలు మాత్రమే ముట్టజెప్పి మిగిలిన డబ్బులను జీఎస్టీ కింద కట్ చేశామని తెలిపారు. మాకు మొత్తం డబ్బులు వస్తాయని అతన్ని అడగగా మీకు అంతే మొత్తం వస్తాయని మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని బదులిచ్చినట్లు తెలిపారు. మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఉన్నతాధికారులు స్పందించి మమ్మల్ని మోసం చేసిన షాపు యజమానిపై చర్యలు తీసుకోని మాకు



రావాల్సిన డబ్బులను తిరిగి ఇప్పించాలని వేడుకున్నారు. ఆందోళన చేసిన వారిలో కోకా సరిత, కోక మున్ని, చెరుకు మరియమ్మ, రేణుక, నాగలక్ష్మి, శిరీష, మాధవి, యాదమ్మ, పద్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి తండ్రి గురువు పద్యార్చన కార్యక్రమం

**శాలిగౌరారం 18 ప్రభాతవార్త**

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం మనిమద్దె జడ్పి స్కూల్ విద్యార్థులు రచయిత చిగురుమళ్ల శ్రీనివాస్ రాసిన అమ్మనాన్న గురువు పద్యార్చన చేశారు. సోమవారం ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది విద్యార్థులు వివిధ పాఠశాలల్లో పద్యార్చన చేశారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానాతో పాటు 100 దేశాల్లోని సమన్వయంతో వందే విశ్వమాతరం పేరుతో చిగురుమళ్ల శ్రీనివాస్ 100 దేశాల్లో నిర్వహిస్తున్న శాంతి సద్భావన యాత్రలో భాగంగా అన్ని పాఠశాలల్లో అమ్మనాన్న గురువు పద్యార్చన కార్యక్రమాన్ని విద్యార్థులు చేస్తున్నారు. అందులో భాగంగానే మనిమద్దె పాఠశాలలోని 15 మంది విద్యార్థులు కంఠస్థంతో సామూహిక పద్యార్చన గానం చేశారు. పాఠశాల తెలుగు పండిట్ పద్య సమన్వయ కర్త మారోజు వెంకటచారి మాట్లాడుతూ విద్యార్థులకు అమ్మనాన్న గురువు పెద్దల పట్ల



గౌరవం పెంచడానికి విద్యార్థులకు సన్మార్గంలో నడవడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. పాఠశాల హెచ్ఎం వెంకటరమణరెడ్డి, ఉపాధ్యాయులు సైదులు, సైదయ్య, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# కళ్యాణం ,కమనీయం

**త్రిపురారం,18డిసెంబర్,ప్రభాతవార్త:**

శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి షష్టి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని శ్రీ పార్వతీజడల రామలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణం కమనీయంగా జరిగింది.దేవి ఉపాసకులు ఎల్లయ్య స్వామి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు లోకేష్‌శర్మ పర్యవేక్షలో ఉదయం 6గంటల నుండి అభిషేక కార్యక్రమాలతోపాటు శాస్త్రోక్తంగా సంప్రదాయ బద్దంగా పలు పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కదు రమణీయంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణ వేడుకలను భక్తులు తిలకించారు.భక్తులు స్వామివారికి అత్యంత భక్తి



శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ-శ్రీనివాస్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి-కవిత ,తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులు ఐక్యతతో కృషి చేయాలి

**చండూరు,18డిసెంబర్,ప్రభాతవార్త:**

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు చండూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న బహుజన బిడ్డలు బిసి,ఎస్సీ,ఎస్టీ,మత మైనార్టీలు ఐక్యతతో అన్నిరంగాలలో ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందని చండూరు మండల అధ్యక్షులు నేరెళ్ల ప్రభుదాస్ విలేకరుల సమావేశంలో సోమవారం వెల్లడించారు.బహుజనులు, మైనార్టీలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా,మున్సిపల్ కౌన్సిలర్‌గా, చైర్మన్‌గా అన్నిటిలో ప్రాతినిధ్యంవహిస్తారన్నారు. కలుద్దాం, నిలుద్దాం, గెలుద్దాం అంటూ మనం బానిసలం కాదు పాలకులం అని నిరూపించడానికి సిద్ధంగా ఉండాలని ప్రభుదాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కదారి



సైదులు యాదవ్, చిలకరాజు శివ, మున్సిపల్ అధ్యక్షులు భూషాక మాణిక్యం, మునుగోడు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అన్నెపాక శంకర్, మున్సిపల్ ఉపాధ్యక్షులు నల్లగంటి మల్లేశం, జిల్లా బివిఎఫ్ కన్వీనర్ పోలె కురుపాటి స్వామి, కిరణ్, మునుగోడు బివిఎఫ్ కన్వీనర్ పోలె రమాశంకర్, శోభన్, మహేష్, చండూరు మండల సభ్యులు పులకరం విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతినికేతన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 18 ప్రభాతవార్త**

క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో రూ.10వేలు విలువగల ఐఐటి,నీట్‌పుస్తకాలను కళాశాల గ్రంథాలయానికి క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు,పెంచికల్‌దిన్నె మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సైతం అత్యున్నత చదువులు చదివేందుకు ఉపయోగపడే ఐఐటి,జెఈఈ,నీట్‌లాంటి పోటీ పరీక్షలకు హాజరై విజయం సాధించే విద్యార్థులు ఉన్నారని,విలువైన పుస్తకాలు కొనుక్కోలేని పరిస్థితులు



ఇబ్బందులు కలగకుండా లైబ్రరీలో అందుబాటులో ఉంచితే విద్యార్థులు ఎవరైనా వాటిని వినియోగించుకోవటానికి వీలవుతుందన్న ఉద్దేశ్యంతో కళాశాల అధ్యాపకుల సూచన మేరకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య,కొప్పు రామకృష్ణగౌడ్,కళాశాల అధ్యాపకబృందం,విద్యార్థినీవిద్యా ర్థులు పాల్గొన్నారు.




## రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా నూక కిషోర్ యాదవ్

**శాలిగౌరారం 18 ప్రభాతవార్త**

శాలిగౌరారం మండలం పెర్క కొండారం గ్రామానికి చెందిన నూక కిషోర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికయ్యారు. కిషోర్ యాదవ్ గ్రాడ్యుయేషన్ విద్య వరకు నకిరేకల్‌లో, హైదరాబాద్ టికెఆర్ కళాశాలలో ఎంబిఏ విద్య మరియు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో లా విద్యను పూర్తి చేశారు. అనంతరం ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ప్రవేశ పరీక్ష రాసి బార్ కౌన్సిల్ మెంబర్‌గా ఎంపికయ్యారు. ఈ



సందర్భంగా కిషోర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు న్యాయ వ్యవస్థలపై సరైన అవగాహన లేక చిన్న చిన్న తప్పులకే అన్యాయాలకు గురవుతున్నారని అలాంటి వారికి న్యాయ వ్యవస్థలపై అవగాహన కలిగించి న్యాయం అందించడమే తన కర్తవ్యమని పేర్కొన్నారు. తన ఉన్నతికి సహకరించిన గురువులకు, తల్లిదండ్రులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమలగిరికి చేరిన అయోధ్య శ్రీరాముని తలంబ్రాలు

**తిరుమలగిరి 18 ప్రభాతవార్త**



అయోధ్యలో రామ మందిర నిర్మాణంలో భాగంగా శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆధ్వర్యంలో జిల్లా నుండి తిరుమలగిరి మండల కేంద్రానికి తలంబ్రాలు సోమవారం చేరుకున్నాయి. వాటిని తిరుమలగిరి క్రాస్ రోడ్డు నుండి తిరుమలగిరి పాత గ్రామంలోని శివాలయంలోకి శోభాయాత్ర ద్వారా వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక విశ్వ హిందు పరిషత్ నాయకులు, హనుమాన్ చాలీసా భక్త మండలి, హిందు వాహిని స్థానిక ఆర్యవైశ్య సంఘం మహిళ సంఘం నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, అయ్యప్ప స్వాములు, శివయ్య స్వాములు తదితరులు ఘనంగా స్వాగతం పలికి శోభాయాత్రలో పాల్గొన్నారు.

## పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు

**తిరుమలగిరి సాగర్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిని యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యేకు వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, జిల్లా నాయకులు శివాజీనాయక్, రమావత్ వీరాసింగ్‌నాయక్, హరినాయక్ తదితరులు ఉన్నారు.

# గిరిజనుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : పీవో

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:



స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో సోమవారం ప్రజా గిరిజన దర్బార్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు మండలాల నుండి గిరిజనులు తమ సమస్యలను వినతిపత్రాల ద్వారా పీవో అంకిత్ (ఐఏఎస్)కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల నుండి వచ్చిన వినతులను సత్వరమే పరిష్క రించాలని పీవో సంబంధిత సెక్టార్ అధి.కారులను ఆదేశించారు. ములుగు జిల్లా, మంగపేట మండలంలోని వాడగూడెం గ్రామం లోని ఎ స్టీ కాలనీకి చెందిన వి. మల్లయ్య, విర. విర, కె. రాంబాబు మరియు ఇతరులు (రి.నెం. 138/ టి.ఎం) పిసా గ్రామ సభ నిర్వహించుటకు దరఖాస్తు చేసుకున్నారని పీవో తెలిపారు. అలాగే ములుగు జిల్లా, తాడ్వాయి మండలం, పదిగా పూర్ గ్రామానికి చెందిన మైత శ్రీను తండ్రి లక్ష్మయ్య (టిఆర్ఎఫ్) ట్రైబల్ రిలీఫ్‌ఫండ్ చేయా లని కోరుతూ దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా, ఏటూర్‌నాగారం మండలం, ఆకుల వారి ఘన్‌పూర్ గ్రామానికి చెందిన గొర్లబాలస్వామి తండ్రి సంతోష్ తన తండ్రి గత ఐటిడిఎ పీవో వద్ద అటెండర్‌గా పనిచేస్తూ మృతి చెందారని కుటుంబ పోషణ కోసం నాకు డ్రైవర్ పోస్టు ఇప్పించాలని కోరుతూ వినతిపత్రం అంద జేయడం జరిగిందని తెలిపారు. ములుగుజిల్లా, తాడ్వాయి మండలం, కామారం గ్రామానికి చెందిన గొంది అరవింద్ కుమార్ తండ్రి నాగయ్య కిడ్నీలో మరియు ఊపిరి తిత్తులలో నీరు రావడం వల్ల మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సాయమై దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. రాజుపేట గ్రామనికి చెందిన కుర్సం వెంకటేశ్వర్లు, దుబ్బా కృష్ణ కుమారి, కె. ముత్త య్యలు పిసా గ్రామ సభ నిర్వహించుకునేందుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ములుగు జిల్లా వాజేడు మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన పూనెం సరస్వతి తండ్రి శ్రీరాములు (లేటు) పెద్ద గొల్లగూడెం (రామ్‌నగర్) మరియు ఎక్కడైనా వర్కర్ పోస్టు ఇప్పించాలని దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ములుగు జిల్లా , గోవిందరావుపేట మండలం, ఇప్పలగడ్డ గ్రామానికి చెందిని పూనెం దివ్య జ్యోతి తండ్రి శోభన్ తాను డిఫెన్స్ కోర్చు చేసేందుకు సివిల్స్ సర్వీస్‌లో ఐపిఎస్ కి కోచింగ్ తీసుకొని యుపి ఎస్‌సి లో ఐపిఎస్ చేయాలను కుంటు న్నాని, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి సహక రించడం లేదని, సహాయం చేయాలని దరఖాస్తు చేసు కున్నట్లు తెలిపారు. ములుగు జిల్లా, మంగపేట మండలం, కొత్తగూడెం గ్రామానికి చెందిన బి. మోహన్ రావు కె. సత్యవతి , ఎన్ శిరీష, మరియు ఇతరులు శ్రీ ఆంజనేయ ట్రైబల్ ఇసుక, మొరం క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్స్ లిమిటెడ్ సహాయక సహకార సంఘం లిమిటెడ్ కత్తిగూడెం టిఎంసీ/ఎంఎల్‌జి/ డిసివో/ 2021/ 26 పిసా గ్రామ సభ నిర్వహించుట గురించి దరఖాస్తు చేసున్నట్లు పీవో అంకిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపివో వసంతరావు, టిడబ్ల్యూ డిడి పోచం, ఎ స్వో రాజ్ కుమార్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు లేనట్లేనా..?

మహబూబాబాద్,డిసెంబర్18,ప్రభాతవార్త



గత రెండు సంవత్సరాల నుండి జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డులు లేకుండా పనిచేస్తున్నారని వారికి అక్రిడిటేషన్ కార్డులు ఇక లేనట్లేనా అని పత్రికా విలేఖరి మధు అన్నారు. సోమవారం జిల్లా గ్రీవెన్స్‌లో సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఏడాది నుండి అక్రిడిటేషన్ కార్డల పంపిణీ దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం వలన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ప్రభుత్వ పరమైన సదుపాయాలు ఎమైనా ఉన్నా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు తప్పనిసరి అంటూ అక్రిడిటేషన్ కార్డులు మాత్రం పంపిణీ చేయడం లేదన్నారు. 239జీవో ప్రకారం 2022-24 సంవత్సరానికి ఒక మీడియా సంస్థలో పనిచేస్తూ మరో మీడియా సంస్థలో అక్రిడిటేషన్ కార్డులు పొంది పనిచేసే వారి కార్డులపై, రద్దు అయిన మీడియా సంస్థలో కార్డు పొందిన వారి కార్డులను పరిశీలించి రద్దు చేయాలని కోరారు. సంస్థ నడవకపోయినా తాను అక్రిడిటేషన్ కార్డులు జర్నలిస్టులమని సంస్థ నుండి అక్రిడిటేషన్ ఉందని నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు అడ్డుగా నిలుస్తూ తమ పని తాము చేసుకుంటూ అనేక వ్యవహారాల్లో కోర్టు కేసులు ఉన్నవారికి, ప్రైవేట్ వ్యక్తులు, మీడియాలో పనిచేయని కిరాణా షాప్ వారికి, ప్రైవేట్ ఉద్యోగులకు, అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని వాటని పరిశీలించి వెంటనే రద్దు చేసి అర్హులైన జర్నలిస్టులకు కార్డులు అందజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలో మాత్రమే 239జీవో ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం లేదని, కార్డు వెనుకబాగంలో ఉన్న నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒకసారి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించడం లేదన్నారు. కమిటీ చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న అర్హులైన ఇంకా అక్రిడిటేషన్ కార్డు పొందని వారికి నూతన కార్డులు మంజూరు చేయాలని కోరారు.

# ఘనంగా పెన్షనర్స్‌డే

మహబూబాబాద్,డిసెంబర్18,ప్రభాతవార్త



మహబూబాబాద్ మున్సిపాలిటి కేంద్రంలోని ఎస్ఎస్‌విఎల్ ఫంక్షన్ హాల్లో ఉద్యోగ విరమణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెన్షనర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గొప్పదని అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో సమాజంలో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. నేను మీరు చెప్పిన పాఠాల ద్వారానే ఈరోజు ఇంతటి వాడినైనానని గురువుల రుణం తీర్చలేనిదన్నారు. విద్యార్థులకు దిశానిర్ధేశం చేయడం వల్లనే ఈరోజు ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. ప్రభుత్వ పరంగా మీకు రావాల్సిన సౌకర్యాలను కల్పించ డంలో నా వంతు కృషిచేస్తానన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఒక్క ఉపాధ్యాయునికే ఉందన్నారు. అనంతరం సంఘం ఆధ్వ ర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. కాగా రిటైర్డ్ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. సత్కరించినవారిలో మండల అధ్యక్షుడు ఐ.రమ ణయ్య, కె.లక్ష్మినారాయణ, బి.వెంకటయ్య, రాములు, రామ చొక్క య్య చారి, సారమ్మ, విజయరావు, సాయిబ్రహ్మాచారి, ఖాదీర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోమయ్య, రత్నమాచారి, జనార్ధన్, వివిధ మండలాల రిటైర్డ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత హెల్త్ క్యాన్సర్ స్కానింగ్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- బాలసముద్రం:

హనుమకొండ బస్టాండ్ సమీపంలోని పద్మాక్షి ఆలయం వద్ద బన్ను ఆరోగ్యదా సేవ సొసైటి, ఐఎంఏ వరంగల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాన్సర్ స్కానింగ్ క్యాంపును వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో టిపిసిసి కార్యదర్శి ఈవి. , కార్పొరేటర్లు తోట వెంక టేశ్వర్లు, జక్కుల రవీందర్, యాదవ్, సయ్యద్, విజయశ్రీ, రాజలి, సయ్యద్, రజాలి, మహమ్మద్ సమద్, పల్లకొండ సతీష్, సంగీత పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన యంపిడిఓలు

కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త



మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఐటీ టెక్నాలజీ, శాసనసభ వ్యవ హారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల పాత్రం కీలకం అని, కావున అధికారులు కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈకార్య క్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు, మహ ముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కాటారం యంపిడిఓ మాలోతు శంకర్ నాయక్, మహదేవ పూర్, పలిమెల యంపిడిఓలు ఎలేశ్వరం చంద్రశేఖర్, చల్ల ప్రకాష్ తది తరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన నాయకులు

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీక రించిన పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖ అధి కారులతో పాటు నేతలు, కార్య కర్తలు ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. టీఎస్ఆర్టీసి నుండి వీసీ సజ్జనర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు.

# క్రిస్మస్ పండుగకు ఏర్పాట్లు

మొదటి పేజి తరువాయి :

ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తూ వారి వారి సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం గౌరవప్రదంగా పండుగలు జరుపుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. సంబంధిత క్రైస్తవ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి సన్నాహలు జరుగుతు న్నాయని, ప్రార్థన మందిరాల అలంకరణ, ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య, తదితర సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రతీ నియోజకవర్గానికి వెయ్యి గిఫ్ట్‌ప్యాక్‌లు, క్రిస్మస్ విందుల నిర్వహణకోసం నిధులు మంజూరు చేసి నియోజకవర్గ, మండల స్థాయిలలో ప్రత్యేక అధికారులు నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘనంగా పండుగ నిర్వహించడానికి అన్నిచర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, మూడు నియోజక వర్గాల క్రైస్తవ ప్రతినిధులు, రాజ్‌కుమార్, థామస్, మారెపాక బాల స్వామి, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కార దిశగా చర్యలు

ప్రజావాణికి హాజరుకానీ అధికారులు, సిబ్బందిపై చర్యలు

జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



**సూర్యాపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** మండల స్థాయిలో ఏర్పాటు చేసే ప్రజావాణిలో అందించే ప్రజా అర్జీలు ఎక్కువడగా అక్కడే పరిష్కరించబడాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, ఏ వెంకటరెడ్డి లతో కలిసి పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై మండల స్థాయిలో అందజేసిన అర్జీలు ఎక్కువగా అక్కడే పరిష్కరించబడాలని అలాగే ప్రజావాణి పోల్డర్‌లో సత్వరమే నమోదుచేయాలని సూచించారు. జిల్లాలోని మీ సేవా కేంద్రాలలో దరల పట్టిక ఉండాలని అధిక వసూల్లపై పిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారికి చర్యలను అదేశించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సురేష్, పి.డి కిరణ్‌కుమార్, డిఏఓ రామారావు నాయక్, డిపిఓ యాదయ్య, డిఈఓ అశోక్, సీపీఓ వెంకటేశ్వర్లు, ఇతర అదికారులు, సిబ్బంది అర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు పత్తి దగ్ధం

- సుమారు రూ.7లక్షల ఆస్తినష్టం



**మునుగోడు డిసెంబర్ 18 ప్రభాతవార్త :** తమ వ్యవసాయ గుడిసెలో రైతు నిల్వ చేసిన పత్తి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైన సంఘటన ఆదివారం అర్ధరాత్రి మునుగోడు మండలకేంద్రంలో సానబండలో చోటు చేసుకుంది.గ్రామంలోని చిలుముల నర్సింహ తమ వ్యవసాయ భూమితోపాటు కౌలు చేసిన భూమిలో పండించిన పత్తి మంచి ధర కోసం నిల్వ చేసిన 70కి ్వంటాళ్ల పత్తి కాలిబూడిద అయింది.రైతు గ్రామస్థుల సహకారంతో మంటలు అదుపు చేసేందుకు ప్రయత్నం చేసినా ఫలితం లేక పోయింది.అగ్నిమాపకశకటం వచ్చినా పూర్తిగా పత్తి కాలిపోయిందని,మంచి ధర లభిస్తుందని దాచుకున్న పత్తి పంట అగ్నికి ఆహుతికావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని,ఆర్థిక సహాయం చేయాలని బాదిత రైతు కన్నీటి పర్యంతం అయ్యారు.సోమవారం మండల తహసిల్దార్ నరేందర్,ఎస్ఐ వెంకటేశ్వర్లు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.పత్తితోపాటు ఎడ్లబండి,ద్విచక్ర వాహనం,వ్యవసాయ పనిముట్లు అగ్నికి ఆహుతయ్యాయి.ఈ మేరకు రైతుకు సుమారు రూ.7లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని అంచనావేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజు,సర ్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు,ఇనుముల రాజు,పాలకూరిఅశోక్, రెవిన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పోస్టులపై కాంగ్రెస్ సర్కార్ దృష్టి



-ఆశావాహుల పైరవీలు

-ఎమ్మెల్యే టికెట్లు త్యాగం చేసిన వారికి మొదటి ప్రాధాన్యత

**భువనగిరి ప్రభాతవార్త:** నామినేటెడ్ పోస్టుల భర్తీపై కాంగ్రెస్ నూతన సర్కార్ దృష్టి పెట్టింది. పోస్టుల భర్తీపై ఏసీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. నూతన సంవత్సర జనవరిలో నెల లోపల చేయాలని నిర్ణయించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన వారికి నామినేటెడ్ పోస్టుల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పిఏసి నిర్ణయించింది. ఇప్పటికే పార్టీ హామీ ఇచ్చిన నేతల జాబితా సిద్ధం చేయాలని ఏఐసీసీ ఇన్చార్జీలకు అధిష్టానం సూచించినట్లు ఆ పార్టీ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. నామినేటెడ్ పోస్టులపై అనేకమంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఆశావాహులు ఢిల్లీ



స్థాయిలో పైరవీరు సాగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలిసింది. స్థానికులకి ప్రాధాన్యత ఇవ్వాలని పైరవీలు ప్రారంభించారు. లోకల్ ఎమ్మెల్యేలు, మంత్రులలో పాటు రాష్ట్రస్థాయిలో వారికున్న పరిచయాలలో పార్టీకి చేసిన సేవలను ఏ కరువు పెడుతూ నామినేటెడ్ పోస్టులను దక్కించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులు పావులు కదుపుతున్నారు. అధిష్టానం మాత్రం పార్టీకి సేవ చేసిన వారికి, ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సమీకరణలతో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. నామినేటెడ్ పోస్టులు దక్చించుకోవడానికి అనేకమంది పోటీ పడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గం నుండి నామినేటెడ్ పోస్టులకు విపరీతమైన పోటీ ఉంది. మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్నగర్, నల్లగొండ, ఆలేరు నియోజకవర్గాల నుండి వారి అనుచరులు నామినేటెడ్ పోస్టులకు దక్చించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ఎమ్మెల్యే టికెట్ల కోసం తీవ్రంగా ప్రయత్నించి టిక్కెట్ రాక నిరాశ చెందిన అనేక మంది నాయకులు నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెంచుకున్నారు. భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ బీసీలకు ఇవ్వాలని, చివరి వరకు ప్రయత్నం చేసిన బీసీ నాయకులు నామినేటెడ్ పోస్టుల కొరకు ముఖ్యంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేటెడ్ పోస్టుల పైరవీరు రాజకీయాలు కాంగ్రెస్‌లో మొదలయ్యాయి.

# ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత : ఎమ్మెల్యే

*22 ఏళ్ళ నా కష్టన్ని బీఆర్ఎస్ పార్టీ గుర్తించలేదు*



**అడ్డగూడూరు ప్రభాతవార్త:** తుంగతుర్తి నియోజకవర్గానికి ప్రభుత్వం నుండి అధిక నిధులు తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికే తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం ఆయన స్వగ్రామం ధర్మారం గ్రామంలో పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 22 ఏళ్ల నా కష్టాన్ని బీఆర్ఎస్ పార్టీ గుర్తించలేదని, తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. తుంగతుర్తి గడ్డ పోరాటాల గడ్డ, పోరు బిడ్డ మందుల సామెల్‌ను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గెలవక ముందు చెప్పిన, గెలిచినంక చెప్తున్న మూసి, బిక్కేరు వాగు నుండి దోసెడు ఇసుక కూడా తియ్యనియ్యను, ఇండ్ల నిర్మాణాలకు మినహా ఇసుక రవాణా జరిగేది లేదన్నారు. వాగు పరివాహక 14 గ్రామాలు బీడు భూములుగా మారి కరువు వచ్చే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుక తియ్యొద్దనే సంకల్పంతో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు బస్సెక్కి ఉచితంగా వెళ్తున్నారని చెప్పారు. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు అవుతున్నది, కళ్యాణ లక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు, త్రాగునీరు, సాగు నీరు కల్పనకు కృషి చేస్తానని అన్నారు. డిగ్రీ కళాశాలలు, రుద్రమ్మ చెరువును రిజర్వాయర్ చేయడానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి రిజర్వాయర్ చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేసే ప్రతి స్కీంను నియోజకవర్గ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆండెం సంజీవ రెడ్డి, మండల పోలెబోయిన లింగయ్య యాదవ్, ఇటికాల చిరంజీవి, ఎంపీటీసీ భారతమ్మ, కొప్పుల నిరంజన్ రెడ్డి, నిమ్మనగోటి జోజీ, పూలపల్లి సోమిరెడ్డి, ఏరో మచ్చస్ రెడ్డి, గూడేపు పాండు, నాగరాజు, బాలెంల సైదులు, బైరెడ్డి సందీప్ రెడ్డి, మందుల జానీ, చిప్పలపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



